ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారం, 14 ఆగస్టు, 2000

వాల్యూం -- IV నంబరు -- 4

శకసంవత్సరము – 1922, శ్రావణం – 23

MONDAY, THE 14TH AUGUST,2000

-- VOL -- IV NO. --4

23 - Shravan , 1922 - S.E.

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |

చీఫ్ రిపోర్టర్ : శ్రీ ఎస్. రాజ సదారామ్

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( మూడవ సమావేశము : నాల్గవ రోజు )

సోమవారము, 14 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయసూచిక

1. సభా కార్యక్రమము

2. ప్రభుత్వ ప్రతిపాదన (కొంతమంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ గురించి)

3. చర్చ

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి రంగం సంబంధిత అంశాల గురించి

(కొనసాగింపు)

4. సబ సమక్షంలో ఉంచిన పత్రములు

5. 2000 2001 సంవత్సరానికి బడ్జెట్ (తుది) సమర్పణ

## సభా కార్యక్రమము

SRI ASADUDDIN OWAISI:(Charminar) Madam Speaker, kindly continue the debate on the power tariff hike. Let the Hon'ble Chief Minister give a reply. For a full day we discussed the matter. Let the Chief Minister reply.

శ్రీ ఎన్. నరసింహయ్య (నక్రెకల్) :- మేడమ్ స్పీకర్, దయచేసి మేము కోరిన సమాధానం ఇవ్వండి. దయచేసి ముఖ్యమంత్రి గారిని కన్‌క్లూడ్ చేయమనండి. వాస్తవంగా రాజకీయ పార్టీలన్నీ చెబుతున్నాయి. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి. ప్రపంచబ్యాంకు షరతులకు తలొగ్గి .. .

( ట్రెజరీ బెంచీల నుంచి పలువురు సభ్యులు లేచి అందరు ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు. ...అంతరాయం)

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్) ః- మేడమ్, ఇది పద్ధతి కాదు. మొన్న కన్‌క్లూడ్ చేసి ముఖ్యమంత్రి గారిని సమాధానం చెప్పించాలని అంటే కాదు, మా సభ్యులు మాట్లాడవలసివుందని కొంతమంది అన్నారు. మా సభ్యులు మాట్లాడితేఅడ్డు పడ్డారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. నరసింహయ్య ః- ధరలు తగ్గిస్తారా లేదా చెప్పండి.

( అంతరాయం)

MADAM SPEAKER: Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: We want to know from the Chief Minister whether the Government is going to roll back the power tariff hike or not.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః- కంటిన్యూ చేయమని మొన్న శుక్రవారంనాడు చెప్పాం . కృష్ణనవరు తీసివేయవద్దని చెప్పాం . కృష్ణనవరు తీసివేశారు. కంటిన్యూగా కూర్చుందాం, అవసరమైతే సాయంత్రం కూర్చుందాం , ముఖ్యమంత్రిగారి సమాధానం విందాం అంటే, ముఖ్యమంత్రి గారు సోమవారం చెబుతారన్నారు.

(అంతరాయం)

(శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్, శ్రీ సున్నం రాజయ్య తమ సీట్లనుంచి వచ్చి వెల్ ముందు నిలబడ్డారు)

MADAM SPEAKER; Please resume your seats. దయచేసి నేను చెప్పేది వినండి

శ్రీ ప్రేంసింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్)ః- మొన్న మాకు అవకాశం ఇచ్చారు. అది కంటిన్యూ చేయండి.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- మైసూరారెడ్డి గారికి తర్వాత ఇచ్చి ఉండాల్సింది, మా సభ్యులకు ముందు ఇచ్చి ఉండాల్సింది.

మేడమ్ స్పీకర్ ః- మీరు కూర్చోండి. Please resume your seats.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- మా హక్కులు పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

(శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ ముంతాజ్ అహ్మద్‌ఖాన్, శ్రీ సున్నం రాజయ్య పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు. కొద్ది క్షణాల అనంతరం లేచి వెల్ లో నిలబడ్డారు.)

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ సయ్యద్ సజ్జాద్(కార్వాన్) ః- రిప్లయి మేడమ్, రిప్లయ్.

శ్రీ ఎన్. నరసింహయ్య ః- ముఖ్యమంత్రిగారు ప్రపంచబ్యాంకు షరతులకు తలొగ్గి ధరలు పెంచారు.

SRI ASADUDDIN OWAISI: You conclude the debate, Madam. We want to know the reply from the Chief Minister.

శ్రీ సయ్యద్ సజ్జాద్ ః- రిప్లయికి డైరెక్షన్ ఇవ్వమ్మా.

శ్రీ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పురా) ః- రిప్లయి కావాలి.

మేడమ్ స్పీకర్ :- దయచేసి వినండి, 11వ తేదీన సెషన్ అయిన తర్వాత ...

(అంతరాయం)

Minister for Legislative Affairs, Leader of the Opposition, Sri Indrasena Reddy and Sri Narasimha Reddy were there. ప్లీజ్ , మీరు కూర్చోండి, మిమ్ములను పిలిపిస్తే మీరు లేరు . పిలిపించడం జరిగింది. I called.

SRI ASADUDDIN OWAISI: I was here in the House Madam Speaker. We want the reply from the Chief Minister.

మేడమ్ స్పీకర్ :- హౌస్ అడ్జర్న్ అయినాక మిమ్ములను పిలిపించడం జరిగింది. అప్పుడు తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, ఈరోజు క్వశ్చన్ అవర్ లేకుండా డిస్కషన్‌కి వెడదామని ఆరోజు నిర్ణయించడం జరిగింది. అందుకనే డిస్కషన్ కంటిన్యూ చేయడం జరుగుతుంది. Please resume your seats.

ఉ. 8.40

డా . వై. ఎస్ . రాజశేఖర రెడ్డి (పులివెందుల) :- మేడమ్, స్పీకర్, సోమవారం రోజు సెషన్ అయిన తరువాత, మీదగ్గర మేము, లెజిస్లేటివ్ ఎ ఫయిర్స్ మంత్రిగారు, తెలుగుదేశం పార్టీకి చెందిన అశోక గజపతి రాజుగారు, నోముల నర్శింహయ్యగారు అందరం కలిసి మాట్లిడిన విషయం కూడా వాస్తవం . That was more an informal thing. ఆరోజు కూడా మేము క్యాటగరికల్‌గా, స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది . అప్పుడు బిజెపికి చెందిన రవీంద్రనాధ్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు . వారి ఉపన్యాసం ముగిసిన తరువా త మళ్లీ అరగంటలో మిగిలిన తెలుగుదేశం పార్టీవారు గానీ, ఇతర ప్రతిపక్ష సభ్యులు గానీ తప్పనిసరిగా మాట్లాడవలసి ఉంటే మాట్లాడించి, తప్పనిసరిగా గం . 9.30 వరకు ముఖ్యమంత్రిగారి రిప్లయి ప్రారంభించితే, గం . 11 .30 వరకు క్లారిఫికేషన్లు పూర్తిచేసుకొంటాము, 12.00 గంటలకు బడ్జెట్ ప్రారంభించితే సజావుగా వుంటుందని చెప్పడం జరిగింది. మొన్న మీదగ్గర జ రిగిన విషయం ఇది . దానికి తెలుగుదేం ప్రభుత్వానికి సంబంధించి లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు మా వైపునుండి మాట్లాడవలసిన వారు 15 మంది వున్నారు, 20 మంది వున్నారు, 30 మంది వున్నారు ఇంకా చాలా సమయం పడుతుంది .

( అంతరాయం )

బడ్జెట్ ప్రజెంటేషన్ లోపల కాకపోవచ్చు . రేపు సోమవారం సెలవు కాబట్టి బుధవారం, గురువారం అవుతుంది అనే పద్ధతిలో మాట్లాడడం జరిగింది . నేను నిన్న మొన్న కర్నూలు, కడప, అనంతపూరు మూడు జిల్లాలకు వెళ్లాను . అక్కడ ప్రజలు చాలా క్లియర్‌గా, క్యాటగారికల్‌గా చెబుతున్నారు.. గడచిన రెండు రోజులుగా ప్రతిపక్ష సభ్యుల, అధికార పక్ష సభ్యుల వాదనలు విన్నాము ఏ ఒక్క చోట కూడా మీ అవినీతి , అసమర్ధతకు సమాధానం చెప్పమని ప్రతిపక్షం కోరుతున్నా అధికారపక్షం నుండి సమాధానం రావడంలేదు . బడ్జెట్ 12.00 గంటలకు ప్రజంట్ అవుతుంది . పెంచిన ఛార్జీలకు బడ్జెట్‌లో కాంపెన్సేటరీ ప్రొవిజన్ లేకపోతే ఏమాత్రం ప్రయోజనం ఉండదు . కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రిని ఖచ్చితంగా అడగండి, పెంచిన ధరలు తగ్గిస్తారా లేదా అని క్యాటగరికల్‌గా అడగండి అని అంటున్నారు . ఇందులో ఏ మాత్రం తేడా లేదు . పెంచిన ధరలు తగ్గిస్తారా లేదా ? ఒకే ఒక్క మాటలో చెప్పించండి . మిగతా అవసరం లేదు . దయచేసి ఇంకా చర్చ వద్దు . ఇది నా స్వంత అభిప్రాయం కాదు, ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టడానికి ప్రయత్నం చేస్తున్నాను . అంతేకానీ మరొకటి కాదు ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు పెంచిన ధరలు తగ్గిస్తారా లేదా అని అడుగుతున్నాను . దయచేసి సమాధానం ముఖ్యమంత్రిగారితో చెప్పించాలని మిమ్ములను కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు దయచేసి చెప్పాలి. పెంచిన ధరలు తగ్గిస్తారా ? లేదా ? ఇంతకంటే మాకు ఏమీ అవసరం లేదు . ప్రజలు ఇంతకంటే ఏమీ కోరడంలేదు . ఇంతకంటే ఏమిలేదు .

( ఈ సందర్భంలో సిపిఐ, ఎంఐఎం, పార్టీలకు చెందిన గౌరవసభ్యులు వెల్ లోకి వచ్చి నిలబడ్డారు)

శ్రీ ఎం నర్సింహులు (ఆలేర్) : మేము ఖచ్చితంగా మా నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉంది .

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది . సమాధానం చెప్పమనండి .

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ వై .రామకృష్ణుడు ః మేడమ్ స్పీకర్, మొట్టమొదట జరిగిన బిఏసి మీటింగ్‌లో ఒక నిర్ణయం తీసుకొన్నాము ఆ నిర్ణయం చూచినట్లయితే, దాదాపు రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పవర్‌మీద యాజిటేషన్ జరుగుతున్నప్పుడు, ఆ సబ్జెక్టుమీద శాసనసభలో డిస్కషన్ ఉండాలని రాష్ట్రప్రభుత్వానికి నోటీసు ఇవ్వడం, ఆ విధంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు కోరినమీద తమరు దానిని చర్చకు ఎలౌ చేశారు . మా పక్షాన మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతిపక్షం కూడా మాట్లాడడం జరిగింది మిగతా పార్టీలు మాట్లాడారు . మాట్లాడవలసినవారు ఇంకా చాలామంది ఉన్నారు . ఇది ఏ సభ్యునకు గానీ, పార్టీకి గానీ సంబంధించింది కాదు .

(అంతరాయం )

ఇదివరకే ఈ ఇష్యూమీద చర్చ జరిగింది కాబట్టి ఇంకా డిబేట్ జరగడానికి వీలులేదు రిప్లయి ఇవ్వండి అనడంలో, మిగిలిన స్పీకర్స్ వారు మొన్న జరిగిన ఇన్‌ఫార్మల్ మీటింగులో కూడా చెప్పడం జరిగింది . రాజశేఖర రెడ్డిగారు కూడా చెప్పారు, 14వ తేదీ గం . 9.30 వరకు డిబేట్ కంటిన్యూ చేయాలని చెప్పారు ఈ ఇష్యూ చాలా ప్రధానమయింది కనుక ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాలని అనుకొంది . ఆవిధంగా అనుకొన్న తరువాత 175 మందికి పైగా సభ్యులున్న మాపార్టీలో ఇప్పటివరకు కేవలం ముగ్గురు మాత్రమే మాట్లాడడం జరిగింది . కాంగ్రెస్‌పార్టీలో కూడా ముగ్గురే మాట్లాడారు. వారు మాట్లాడడానికి ఇష్టపడకపోతే మాకు అభ్యంతరం లేదుగానీ, మా మెంబర్లు మాట్లాడడానికి సిద్ధంగా వున్నారు. సభ్యుల హక్కులు కాలరాచేవిధంగా గౌరవసభ్యులు మాట్లాడడం మంచిది కాదు డిబేట్ కంప్లీట్ అయిన తరువాత సమాధానం చెప్పడానికి ముఖ్యమంత్రిగారు సిద్ధంగా వున్నారు . Now the subject is before the House. కానీ డిబేట్ అవసరం లేదు, మా డిమాండు నెరవేర్చమని అనడం సమంజసం కాదు . మాట్లాడదలచుకొన్న సభ్యులతో మాట్లాడించండి . వారి అభిప్రాయాలు తెలుసుకొని సమాధానం చెప్పడం సమంజసం . వారు కూడా ప్రజలలో నుండి వచ్చినవారే . దాని తరువాత ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నారు .

( అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: Madam, we want to hear what reply the Hon'ble Chief Minister wants to give. Roll back is the only solution.

(All the members belonging to Congress(I) party were on their feet and started raising slogans, “We demand Roll Back”

ఉ.9.00

(“ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి” – “ వి డిమాండ్ రోల్ బాక్ ” అని నినాదాలు ఇస్తూ కాంగ్రెసు సిపిఐ మరియు సిపిఐఎమ్ సభ్యులు తమతమ స్థానాలను వదిలి వచ్చి పోడియం వద్ద నిలబడినారు ఎం . ఐ . ఎం . పార్టీ సభ్యులు తమ స్థానాల్లో నిలబడినారు)

( పోడియం వద్ద ఉన్న సభ్యుల నుండి “ప్రజల హక్కులను కాపాడాలి” – “ పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గించాలి” – “ బేషరతుగా ఉపసంహరించాలి” అని కూడా నినాదాలు ఇచ్చారు )

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి ....

( “అవినీతి ప్రభుత్వం నశించాలి” -- “ అవినీ తి ప్రభుత్వం డౌన్ డౌన్” అంటూ తిరిగి కాంగ్రెసు పార్టీ సభ్యులు నినాదాలు చేశారు ). ఈ సమయంలో టిడిపి సభ్యులు తమ అభ్యంతరం తెలిపారు .

ఉ. 9.10

(అంతరాయం)

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):- అధ్యక్షా, శుక్రవారంనాడు విద్యుత్ ఛార్జీల పెంపుపై నేను మీ యొక్క ఆజ్ఞపై అసంపూర్తిగా ముగించడం జరిగింది. ఆ రోజున మీరు, నాకు మాట్లాడడానికి తిరిగి అవకాశం ఇస్తానని చెప్పి నేడు ఇచ్చారు. అంటే నాకు మైక్ ఇచ్చినట్లే కదా. నేను మాట్లడుతుంటే సభ్యులు అడ్డు తగలడం అప్రజాస్వామికం. నాకు జరుగుతున్నట్లే భవిష్యతులో మీకు (పాలక, ప్రతిపక్ష

సభ్యులకు) కలగవచ్చు. డిబేట్ మధ్యలో, డిస్కషన్ మధ్యలో ముఖ్యమంత్రిగారి రిప్లయి కావాలని ప్రతిపక్ష సభ్యులు కోరడం సరైన పద్ధతి కాదు. ముందు నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. నేను మాట్లాడిన పిదప ముఖ్యమంత్రి గారు రిప్లయి ఇస్తే ఇవ్వమనండి.

(అంతరాయం )

( ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి '', ''అసలే కరవు, ఆపై విద్యుత్ ఛార్జీల బరువు'' అని పదే పదే నినాదాలు .)

మేడమ్ స్పీకర్ :- దయచేసి సభ్యులందరూ తమ తమ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్. విద్యుత్ ఛార్జీల విషయమై సభ్యులందరికీ మాట్లాడే హక్కు ఉంది. సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది. మీరు ఈ అంశమై బి.ఎ.సి. లో ఒప్పుకొన్నారు. దాని ప్రకారంగా డిస్కషన్ కి అలౌ చేయండి.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

నాగేందర్ గారూ, మీరు మాట్లాడుతున్నప్పుడు మేము ఇలానే అడ్డుతగిలితే ఎట్లా ఉంటుందో ఆలోచించుకోండి.

మేడమ్ స్పీకర్ :- దయచేసి అందరు సభ్యులు కూర్చోండి.

(గౌ. సభాపతి తమ స్థానములో లేచి నిలబడ్డారు. సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు.)

బి.ఎ.సి. లో ఒప్పుకొన్న ప్రకారంగా డిస్కషన్ చేయాలని కోరుతున్నాను. రవీంద్రనాథ్ రెడ్డి గారూ మీరు మాట్లడండి.

( అంతరాయం )

( కాం గ్రె స్ శాసనసభ్యులు  చెవ్వుల్లో  పువ్వులు పెట్టుకొన్నారు.)

(అంతరాయం)

ఉ.9.20

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నినాదాలు చేశారు. )

(అంతరాయం)

మేడం స్పీకర్ః– దయచేసి కూర్చోండి  .

( ప్రజల హక్కులను కాపాడాలి.   దొంగల రాజ్యం . దోపిడి రాజ్యం అంటూ ప్రతిక్షసభ్యులు నినాదాలు చేశారు)

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః–దయచేసి కూర్చోండి.  డిస్కస్ చేద్దాము. సభ్యులు చాలా మంది తమ నేమ్స్ ఇచ్చారు.  వారంతా మాట్లాడాలి. మీరు కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః–స్పీకరు గారూ వాళ్లు పువ్వులు తీసుకువాచ్చారు.  మాకు ఇద్దామనుకున్నారు.  కానీ  వాళ్లచెవుల్లోనే పెట్టుకున్నారు.  దివాకర రెడ్డిగారు రాజశేఖర రెడ్డిగారికి , ఆయన ఇంకోరికి  పెట్టారు. వాళ్లకు వాళ్లే పెట్టుకున్నారు.  ఆడవాళ్లకు ఇవ్వలేదు. ఇస్తే అందంగా వుండేది.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామాబాద్)ః- ప్రజల హక్కులను కాపాడాలి. ఈరోజు ముఖ్యమంత్రిగారికి ఒక మనవి చేస్తున్నాను. ఆయన అసెంబ్లీలో జరుగుతున్న గందరగోళం చూస్తున్నారు. గత రెండు మాసాలుగా రాష్ట్రం అంతా ఈ విషయమ్మై అతలాకుతలంగా వుంది . దానిని ఆయన గమనిస్తున్నారు. వారు ఒక్క సెన్‌టెన్స్ ప్రజల అభిమతం కొరకు మాట్లాడితే బాగుంటుంది. ధరలు తగ్గిస్తామని చెపితే బాగుంటుంది. ఈ సమస్య సమసి పోతుంది. A sentence from the Hon'ble Chief Minister that he will roll back the power tariff hike will solve the problem.

{ at this juncture, the Hon'ble Members from treasury benches shouted slogans demanding discussion on the subject.}

{ the Hon'ble Members from Congress Party, C.P.I.{M} and M.I.M. also shouted slogans demanding reply from the Hon'ble Chief Minister.}

మేడమ్ స్పీకర్ః- దయచేసి కూర్చోండి. డిస్కస్ చేద్దాము.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూర్) ః- రైతు సంక్షేమాన్ని కాపాడాలి. ముఖ్యమంత్రిగారిని మాట్లాడమనండి. ధరలు తగ్గిస్తామని ఒక్క మాట చెప్పమనండి.

(అంతరాయం )

ఉ. 9.30

( ''విద్యుత్ మీద చర్చ కొనసాగాలి'' అని అధికార పక్ష సభ్యుల నుండి నినాదాలు )

(అంతరాయం)

( 'వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలి'' అని కాంగ్రేస్ సభ్యుల నుండి నినాదాలు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:అధ్యక్షా, విద్యుత్ మీద చర్చ గురించి వచ్చినప్పుడు బి .ఎ.సి.లో అపోజిషన్ పార్టీ లీడరు ఉన్నారు. ఆల్ పార్టీ లీడర్సు ఉన్నారు. శుక్రవారం జరిగిన బి.ఎ.సి. గురించి

కాదు, మొదటి రోజు జరిగిన బి.ఎ.సి.గురించి మాట్లాడుతున్నాను ఓవైసీగారు, ఆరోజు అందరం ఉన్నాము. విద్యుత్ చార్జీల విషయమై చర్చిద్దామని అడిగినప్పుడు నేను దానికి ఒప్పుకొన్నాను. క్వొశ్చన్ అవర్ లేకుండా చర్చ జరగాలని అన్నారు దానికి ప్రభుత్వం తరుపున చర్చించుకోమని చాలా స్పష్టంగా చెప్పాను. ఇప్పటికి చర్చపైన 9మంది మాత్రమే మాట్లాడారు. అపోజిషన్ పార్టీ లీడరు రెండున్నర మూడు గంటలు మాట్లాడారు. మైసూరారెడ్డిగారు గంటన్నర మాట్లాడారు. శుక్రవారం రోజున రవీంద్రనాద్‌రెడ్డిగారు మాట్లాడుతుంటే హౌస్‌లో అందరిని అడిగి రెండు గంటలకు ఎడ్జర్న్ చేసి సోమవారం రోజున మొదట వారికి అవకాశం ఇద్దామని హౌస్‌లోనే కమిట్ చేయడం జరిగింది.దానిని బేస్ చేసుకొని స్పీకర్‌గారు ఆల్ ఫ్లోర్ లీడర్సుని పిల్చారు, అప్పుడు ఓవైసీగారు లేరు మిగతా అందరు ఉన్నారు. అసెంబ్లీ ప్రారంభమైనప్పటినుంచి చరిత్రలో ఇప్పటివరకు ఎప్పుడు కూడా క్వొశ్చన్ అవర్ సస్పెండు చేసింది లేదు. ప్రతిపక్ష పార్టీల వారు వద్దు అంటే మూడవ రోజున కూడా క్వొశ్చన్ అవర్ లేకుండా మనం విద్యుత్ మీద చర్చ పెట్టుకోవడం జరిగింది .నేను అయితే రెండు రోజులు కూడా ఉదయం నుంచి ఎప్పటికప్పుడు సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. చర్చ పూర్తి అయితే నేను సమాధానం చెబుతాను. ఈ రోజు చర్చ జరగనీయకుండా అడ్డుపడడం డెమాక్రసీ కాదు. నేను అందరిని ఒకటే కోరుతున్నాను. ఈరోజు ఇంకా రెండున్నర గంటలు మాత్రమే ఉన్నది, రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు . ఇంకా కొంతమంది సభ్యులు మాట్లాడాలి అని అంటున్నారు. చర్చ జరగనీయండి చర్చ జరిగిన తరువాత స్పీకర్‌గారు ఆదేశాలు ఇస్తే నేను సమాధానం చెప్పడానికి సిద్దంగా ఉన్నానని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. దయచేసి చర్చ జరగనీయండి అడ్డుకోవద్దు అదేవిధంగా కొంతమంది పోడియం దగ్గరకు వస్తున్నారు . ఎథిక్స్ కమిటి పెట్టుకొన్నాము. సత్‌సంప్రదాయాన్ని మనం నెలకొల్పుకొంటున్నాము . ఆ విధంగా దగ్గరకు రావడంవల్లనే సమస్యలు వచ్చేటట్టు చేసుకోవడం కరెక్టు కాదు. మనం అందరం కూడా సభను హుందాగా జరుపుకోవలసిన అవసరం వుంది. డెమాక్రసీలో చాలా పద్ధతులు ఉన్నాయి డెమొక్రటిక్‌గా పోవలసిందిగా మరొక్కసారి మిమ్ములందరిని కోరుకొంటున్నాను. మనం చర్చించవలసిన అవసరం ఉందనిచెప్పి ఈ హౌజ్‌కు కూడా అప్పీలు చేస్తున్నాను .రెండు రోజుల నుంచి కూడా స్పీకర్‌గారు ఎప్పుడు సమాధానం చెప్పమంటే అప్పుడు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దయచేసి చర్చను కొనసాగించవలసిందిగా నేను మిమ్ములను కోరుతున్నాను.

డా .వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి:అధ్యక్షా, ఈ విద్యుత్ సమస్య చాలా తీవ్రమైన సమస్య . అసెంబ్లీ సమావేశాలు మొదలైతే ఇది తప్ప మరొక సమస్య చర్చించడానికి అవకాశమే లేదు. ఈ సమస్యను

చర్చించ వలసిన  అవసరం చాలా వుంది.  మేము కోరాము ఆ మేరకు  అసెంబ్లీలో రెండు రోజులు చర్చ జరిగింది.   అంతకుముందు 70 రోజుల నుంచి ..................

(అంతరాయం)

రెండు రోజులు మాట్లాడిన  తరువాత మేము అడిగిన దానికి జవాబు రావడంలేదు. అన్నిటికంటే ముఖ్యంగా  అసలీ ప్రయివేటీకరణ  రీస్ట్రక్చరింగ్,  రిఫార్మింగ్ అనేది  కేవలం ఉన్న ధరలను తగ్గించడానికి అని బడ్జెటు  స్పీచ్‌లో మాట్లాడతారు.ముఖ్యమంత్రిగారు ఫ్లోర్ ఆఫ్‌ది హౌజ్‌లో చెబుతారు. కాని అడ్డగోలుగా ధరలు పెంచుతున్నారు.గత రెండు రోజులుగా  రాష్ట్రంలోకి పోతే  ప్రజలు ఏమంటున్నారు అంటే  మీ సభా హక్కులను కాపాడడం  కాదు మాకు కావాలసింది,   ప్రజల హక్కులను కాపాడమని అంటున్నారు. ప్రజల హక్కులను కాపాడవలసిన అవసరం  ప్రజాస్వామ్యంలో  ప్రజా ప్రతినిధుల పైన నూటికి నూరుపాళ్లు వుంది.  కాబట్టి  హక్కులను కాపాడండి.  చర్చలు కాదు కావలసింది, ెంచిన ధరలు తగ్గిస్తారా లేదా రెండు ముక్కలు చెప్పండని కోరుతున్నాను. ఇంతకంటే  ప్రజలు ఇంకా,  ఇంకా, ఇంకా చర్చలు వినడానికి సిద్ధంగా లేరు. పెంచిన  ఛార్జీలు తగ్గిస్తారా? లేదా?  ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పండి . మేము కొత్తగా ఏమి చెప్పడంలేదు మీరు అన్నమాట నిలబెట్టుకోమని కోరుతున్నాను.   మీ బడ్జెటు స్పీచిలో అసెంబ్లీలో చెప్పిన మాటలు నిలబెట్టుకోమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.ఇవాళ 12 గంటలకు అసెంబ్లీలో బడ్జెటు ప్రవేశపెట్టబోతున్నారు. బడ్జెటు ప్రవేశపెట్టడానికి ముందే తీర్మానం చేయవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి.  ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబు బడ్జెటులో ప్రతిబింబింపచేసే పరిస్థితి రావాలి.   ఇప్పుడు చార్జీలు ఉపసంహరించి ఆ మేరకు బడ్జెటు ప్రొవిజన్ చేస్తే తప్ప రాష్ట్ర ప్రజలు అంగీకరించే పరిస్థిలోలేరు.   కాబట్టి 12 గంటలకు బడ్జెటు ప్రజంటు చేస్తున్నారు.  అంతకంటే ముందుగానే  ఉపసంహరించుకొంటారా లేదా జవాబు చెప్పండి .జవాబు చెప్పనంతవరకు ఈ రాష్ట్ర అసెంబ్లీలో  బడ్జెటు ప్రవేశపెట్టే సమస్య లేదు, లేదు, లేదు అని మనవిచేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ముందు విద్యుత్ చార్జీలు ఉపసంహంరిచుకోండి తరువాత బడ్జెటు ప్రవేశపెట్టుకోండి. మీకు చర్చ కావాలంటే మాకు అభ్యంతరంలేదు బడ్జెటు వాయిదా వేయండి. రేపు బడ్జెటు ప్రవేశపెట్టుకొందాము.

ఇవాళ అంతా చర్చించుకొందాము మాకు ఏమి అభ్యంతరంలేదు. బడ్జెటు ప్రజంటు చేయకముందే క్యాటగ్యారికల్‌గా జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది, ఉంది, ఉంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈయొక్క అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజున బి.ఎ.సి.లో టైము టేబుల్ ఫిక్స్ చేసిన తరువాత రాజశేఖరరెడ్డిగారు విద్యుచ్ఛక్తి మీద ప్రత్యేకంగా చర్చించుకోవాల అన్నప్పుడు క్వొశ్చన్ అవర్ కూడా క్యాన్సిల్ చేద్దామని చెప్పారు. ఆ రోజు మనందరం సభా సమయాన్ని పాటించకుండా పూర్తి చేసుకొన్నప్పుడు మరుసటి రోజు ఈయొక్క చర్చ కంటిన్యూ చేయాలనుకొన్నప్పుడు క్వొశ్చన్ అవర్ ఉన్నది దానిని క్యాన్సిల్ చేయకూడదు అని చెప్పాను . క్వొశ్చన్ అవర్ క్యాన్సిల్‌చేస్తే వాళ్లవాళ్ల నియోజక వర్గాలలో ఉండేట టువంటి సమస్యలు ఇక్కడ ప్రశ్నించే అవకాశం పోతుంది. రెండవ రోజున క్వొశ్చన్స్ సర్క్యులేటు చేసి మళ్లీ దానిని క్యాన్సిల్ చేశారు. రెండవ రోజు కూడా చర్చ జరిగింది. చివరికి దీనిని పూర్తి చేయాలి ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వాలి,మా సభ్యులు మాట్లాడాలి ఎంత త్వరగా పూర్తిచేస్తారని చెప్పినప్పుడు చర్చ పూర్తికాకపోతే ఇంకో రోజు పెట్టుకొందామని చెప్పినప్పుడు ఈ సభలో నేను ఒక్కడినే ఆ రోజునే పూర్తి చేయాలని చెప్పాను.

ఉ 9.40

అపుడు మీరేమన్నారంటే, ఫ్లోర్‌లీడర్స్‌ను మీ ఛేంబర్‌లోకి పిలిచి మాట్లాడతామన్నారు, చివరికి ఆరోజు క్వశ్చన్ అవర్ లేకుం డా చేశారు . ఈరకంగా మూడు రోజులు క్వశ్చన్ అవర్‌లేదు . క్వశ్చన్ అవర్ లేకుంటే రూలింగ్ పార్టీ వారు సమాధానం చెప్పనక్కర్లేదు, వాళ్లకదే హేపీ . అదేవిధంగా కాంగ్రెస్ వాళ్లకు చర్చ జరుగుతోందని మరొక రకంగా హేపీ . మధ్యలో మేము హక్కులను కోల్పోతున్నాం, మాహక్కులను కాపాడుకోవలసిన బాధ్యత మామీద ఉంది . ఈ సభలో ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతున్నపుడు, ఆయనను అబ్‌రప్ట్‌గా ఆపుచేసి, మీరు మాట్లాడవలసిన అవసరం లేదు, మీరు సమాధానం చెప్పండని అవతలివాళ్లను మాట్లాడమనే సందర్భం ఎపుడూ రాలేదు . మొన్న మీటింగులో కూడా చెప్పాను, అంతకుముందు కూడా చెప్పాను, మినిష్టర్‌గారితో కూడా చెప్పాను . అవసరమైతే వర్కింగ్ లంచ్ తీసుకొని చర్చ పూర్తి చేద్దామని ఆ ముందు రోజు కూడా చెప్పాను . ఈవెనింగ్ కూర్చుందాం అని కూడా చెప్పాను . ఈ హౌస్‌లో ఉన్న మిగతా సభ్యులకు క్వశ్చన్ అవర్ లేకుండా అడ్డుపడతున్నారు.

మేమైతే మాట్లాడాం, రెండు, మూడు గంటలు మాట్లాడాం, మాపబ్బం గడిచిపోయింది, మేము మాట్లాడింది పేపర్లలో వచ్చింది, మాది అయిపోయిందని, అదేవిధంగా రూలింగ్ పార్టీవాళ్లు, మీరిద్దరేనా

ఈ హౌస్‌లో వున్నది? మిగతా సభ్యులు కూడా వున్నారు, మాకు మాట్లాడడానికి హక్కులేదా? మా సభ్యులు మాట్లాడిన తర్వాత, వాళ్ల సభ్యులు మాట్లాడే అవసరం వారికి లేకుంటే, ముఖ్యమంత్రిగారిని రిప్లై ఇవ్వమని మీరు డైరెక్షన్ ఇవ్వండి . మళ్లీ ఈరోజు ఒక్కొక్కరు గంటన్నర, రెండు గంటలు మాట్లాడుతున్నారు. మా సభ్యులు మాట్లాడవలసివచ్చేసరికి కాంగ్రెస్ వాళ్లు మాట్లాడుతున్నారు. మేము మాట్లాడుతున్నపుడు ఎందుకు అడ్డుకోవాలి?

(అంతరాయం)

I am the only person who insisted that reply should be given on the same day.
ఈరోజు రిప్లై ఇవ్వడానికి వీలుకాకపోతే దాన్ని ప్రొలాంగ్ చేసుకోండి, మాసభ్యులు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, మా సభ్యులు మాట్లాడిన తర్వాత, ముఖ్యమంత్రిగారిని సమాధానం యివ్వమని చెప్పండి, మా సభ్యులని ఎవరినైతే అబ్‌రప్ట్‌గా మాట్లాడకుండా ఆపుచేశారో, ముందు వారికి మాట్లాడడానికి అవకాశం యివ్వండి. ఆ తర్వాత హౌస్‌కు సంబంధించి ఏమి డెసిషన్ తీసుకుంటారో తీసుకోండి . మనం కొన్ని నార్మ్స్‌ను చేసుకున్నాం, అనుకున్న పద్ధతి ప్రకారం ముందుకెళ్లవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

ఈ హౌస్‌లో గత 50 సంవత్సరాల్లో ఎపుడైనా ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతున్నపుడు అబ్‌రప్ట్‌గా మాట్లాడకుండా ఆపు చేసిన సందర్భాలున్నాయా? లేవు . మా సభ్యులను మాట్లాడనీయకుండా ఆపుచేశారు . ఆరోజు జరిగిన మీటింగులో 16వ తేదీనాడు రిప్లై ఇవ్వవచ్చన్నారు . 16నాడు ప్రభుత్వం బడ్జెట్ ప్రజెంటేషన్ చేయాలనుకున్నపుడు, జనరల్‌గా అపోజిషన్ లీడర్ ఫార్మాలిటికోసం రెండు,మూడు నిమిషాలు మాట్లాడతారు, అపుడు రాజ్యాంగపరమైన ఇబ్బందులు కుడా ఏమీ ఉండవు, ఆతర్వాత ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారని ఆరోజు మాట్లాడారు. స్పీకర్ ముందు కూర్చున్నపుడు ఆవిధంగా డిస్కషన్ చేయడం జరిగింది, రాజశేఖర్‌రెడ్డిగారు కూడా ఒప్పుకున్నారు. కాని ఈరోజు మాసభ్యులు మాట్లాడడానికి వీలు లేదని చెప్పడం సరైందికాదు . పొలిటికల్ పార్టీలమధ్య ఎపుడైనా ఒక విషయం గురించి డిస్కషన్ జరిగినపుడు దానికి సంబంధించి రిటెన్‌గా, వ్రాతపూర్వకంగా జంటిల్‌మెన్ అగ్రిమెంట్స్ వుంటాయి, దాని ప్రకారం 16నాడు కొంతవరకు లిబరలైజ్ చేసుకొని కొంతమంది సభ్యులు మాట్లాడవలసివుందని ఆరోజు చెప్పారు . అయితే క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేయవద్దు, సభ్యులు నష్టపోతారని కూడా ఆరోజు నేను చెప్పాను . ఆరోజు మాసభ్యులను మాట్లాడకుండా చేయడం సమంజసం కాదు, ఇపుడైనా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, స్పీకర్ రూములోగాని, బి.ఎ.సి.లో గాని

అక్కడ మాట్లాడినవన్నీ కమిట్‌మెంట్స్ . One has to honour it. మేడమ్, మా సభ్యులకు అవకాశం యివ్వండి, మాట్లాడతారు, రాజశేఖర్‌రెడ్డిగారు మామీద అనేక ఆరోపణలు చేశారు, ఆరోజే సరిదిద్దుకోమని చెప్పాను, కాని అవన్నీ రికార్డుల్లోకి వెళ్లాయి . మా సభ్యులు మాట్లాడుతున్నపుడు ఆపుజేసే పద్ధతి సరైంది కాదు, మాపార్టీ అభిప్రాయాలు మేము చెబుతాం, మీ అభిప్రాయాలు మీవి, మా అభిప్రాయాలు మావి. కాని ఈ హౌస్‌లో రూలింగ్ పార్టీవాళ్లు, అపోజిషన్ పార్టీ వాళ్లు మధ్యలో వుంటూ, మా సమయాన్ని వృధా చేస్తున్నారు. మాకుండే అవకాశాలను హరించివేస్తున్నారు, క్వశ్చన్ అవర్ వుండవలసిందే . ఇంకా డిస్‌కషన్ పేరుమీద క్వశ్చన్ అవర్‌ను క్యాన్సిల్ చేయవద్దని చెబుతూ, మాసభ్యులకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను .

Dr. Y.S.RAJASEKHARA REDDY: My name has been referred by Mr. Indrasena Reddy. అందుకే క్లారిఫై చేయాలనుకుంటున్నాను. అధ్యక్షా, శుక్రవారం నాడు బి.జె.పి.కి చెందిన రవీంద్రనాథ్‌రెడ్డి గారు మాట్లాడుతున్నపుడు ఆపుచేశారన్నారు, ఆరోజు కూడా చెప్పాను, ఆరోజు సాయంత్రం కూర్చుని పూర్తి చేద్దామన్నాను . We are very very clear about it. తర్వాత మీదగ్గర ఫ్లోర్ లీడర్స్ కలిసి మాట్లాడుతున్నపుడు కూడా చెప్పాం, రవీంద్రనాథ్‌రెడ్డిగారు మధ్యలో ఆపేశారు కాబట్టి ఆయన చర్చ కొనసాగించాలి. ఆ తర్వాతి రోజున హౌస్ ఉదయం 8.30 గంటలకు మొదలవుతుంది కాబట్టి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లుగాని, కాంగ్రెస్‌పార్టీవాళ్లుగాని, మిగతా పార్టీ వాళ్లుగాని ఒక టైం లిమిటేషన్ పెట్టుకుని గం . 9.30 వరకు మాట్లాడడం పూర్తిచేయాలి, గం. 9.30 నుంచి గం. 11.30 వరకు రెండుగంటల సమయంలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు, ముఖ్యమంత్రిగారు సమాధానం యిచ్చిన తర్వాత, ఏవైనా క్లారిఫికేషన్స్ వుంటే ఒక అరగంటలో పూర్తి చేసుకుని మధ్యాహ్నం 12.00 గంటలకు బడ్జెట్ పెట్టవచ్చని చాలా క్లియర్‌గా చెప్పాం . కాని లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు చాలా క్యాజువల్‌గా మాట్లాడుతూ, మావాళ్లు పదిమంది ఉన్నారు, పదిహేనుమంది ఉన్నారు, వాళ్లంతా మాట్లాడాలన్నారు . ఇంతకుముందు కూడా ఇష్టం వచ్చినట్లు, ఇష్టం వచ్చినన్ని రోజులు మాట్లాడడానికి ఈ అసెంబ్లీలో అవకాశాలున్నాయా? ఏ విషయం మీదైనా చర్చ జరుగుతున్నపుడు, దాని మీద మాట్లాడడానికి ఆయా పార్టీలకు, తెలుగుదేశం పార్టీగాని, అపోజిషన్ పార్టీగాని, సమయాన్ని డివైడ్ చేసి అనుమతించే ఆనవాయితీ వుంది . అదేవిధమైన పద్ధతిలో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను . మొత్తం మీద మేము మాట్లాడింది ముగ్గురం, బిజెపి వాళ్లు ఒకరు పూర్తిగా మాట్లాడారు, మరొకరు అసంపూర్తిగా మాట్లాడారు, ముగ్గురం మాట్లాడినా, అదేమీ మేము

ఎక్కువగా మాట్లాడినట్లు కాదు . అన్నింటికంటె ముఖ్యంగా ఈరోజు 12 .00 గంటలకు బడ్జెట్ ప్రెజంట్ చేయబోతున్నాం .

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డిః రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పింది కరెక్టే, దాని ప్రకారం ఈరోజు 8.30 గంటలకు మా సభ్యులకు మాట్లాడే అవకాశం యివ్వాలి, మీరు చెప్పినట్లు 8.30 నుంచి 9 .30 వరకు చర్చ పూర్తి చేసిన అనంతరం ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు, కాని . . .

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః మీ సభ్యులు మాట్లాడుతున్నపుడు అభ్యంతరం పెట్టలేదు, రవీంద్రనాధ్.రెడ్డిగారు పూర్తి చేసిన తర్వాత, ముఖ్యమంత్రిగారు రిప్లై యిస్తారు, క్లారిఫికేషన్స్ వుంటే అవి కుడా పూర్తి చేసుకున్న పిదప 12.00 గంటలకు బడ్జెట్ పెట్టాలనుకున్నాం . ఎలక్ట్రిసిటీ ఛార్జెస్‌కు సంబంధించి ప్రభుత్వం రోల్‌బ్యాక్ కావాలి, ఎలక్ట్రిసిటీ బోర్డుకు యివ్వవలసిన సబ్సిడీలు పెంచాలి, మొట్టమొదటిసారిగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన సబ్సిడీ విషయాన్ని బడ్జెట్‌లో రూపొందిస్తున్నట్లు పేపర్లలో చూశాం, మాకు అభ్యంతరం లేదు, సబ్సిడీ ఏ మేరకు యిచ్చారో ఆ మేరకు .....

(అంతరాయం)

పెంచిన రేట్ల విషయంలో ప్రభుత్వం రోల్‌బ్యాక్ అయితే మేము తప్పకుండా సహకరిస్తాం . విద్యుత్ ఛార్జీల తగ్గింపుకు సంబంధించిన క్రెడిట్ మాకు వద్దు, ఆ క్రెడిట్‌ను ముఖ్యమంత్రిగారినే తీసుకోమని చెప్పండి, మేము ధర్నాలు, ఆందోళనలు చేస్తేనే రేట్లు తగ్గాయని మేము ఎక్కడా చెప్పుకోం, ఆ క్రెడిట్‌ను పూర్తిగా వారినే తీసుకోమనండి, వడ్లగింజలో బియ్యం గింజ కానేకాదు, చివరగా *ఒకేఒక మాట చెబుతున్నాను,* పెంచిన ధరలను తగ్గించాలని కోరుతున్నాను .

ఉ 9.50

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this is a very important issue and it is engaging the attention of the whole state for the last two and a half months. It is a question of life and death to the common men and women of our state. Through you, Madam Speaker, I on behalf of my party, request the Hon'ble Chief Minister to reply as the Chief Minister of the state of Andhra Pradesh, but not as the President of Telugu Desham Party. Many a Member from all the political parties in this august House have spoken at length for the last two days. Let this

debate not turn into a farce, otherwise, it will be detrimental to the people of our state. Still we have two hours time to present the budget to-day. Let the Hon'ble Chief Minister give the reply. The whole state is waiting for the reply of the Hon'ble Chief Minister. In the very fitness of things, before presentation of budget at 12.00 noon, to-day, let the Hon'ble Chief Minister give his reply. Madam Speaker, I kindly request you to conclude this debate and let the Hon'ble Chief Minister give his reply as to whether is he rolling back the hike in power tariff or not, because, for the last two and a half months, serious agitations throughout the state are going on. We are also responsible representatives of the people at large.

శ్రీ ఎన్. నర్సింహయ్యః అధ్యక్షా, మొన్న జరిగిన బి.ఎ.సి. మీటింగులో కూడా చాలా క్లియర్‌గా చెప్పాను, అపుడు రాజశేఖర్‌రెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు, రామకృష్ణుడుగారున్నారు. 9.30 గంటలవరకు ఎవరెవరు, ఏఏ పార్టీకి ఎంత టైం ఇవ్వాలో స్పెసిఫిక్‌గా చెప్పలేదు. బడ్జెట్ ప్రెజెంటేషన్‌కంటె ముందు ముఖ్యమంత్రి రిప్లై కావాలని కోరాం. ఆరోపణలు, ప్రత్యారోపణలు జరగుతున్నాయి, ఏదైతే కామన్‌మేన్ ఆశిస్తున్నాడో అది అందడం లేదు . దయచేసి బడ్జెట్ ప్రెజెంటేషన్‌కు ముందు ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వవలసిన అవసరం ఉందని కోరుతున్నాను, ముఖ్యమంత్రిగారు విద్యుత్ ఛార్జీలను వరల్డ్ బ్యాంకు పెంచమంటే పెంచుతున్నారా? అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు .

శ్రీ ఎం .నర్సింహులుః అధ్యక్షా, వాస్తవానికి ఇన్నేళ్ల కాలంలో నేను చూస్తున్నాను .. . . . . .

(అంతరాయం)

డా. వై .ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, నర్సింహులుగారు ఫ్లోర్ లీడరా? ఆయన ఏ పార్టీకి చెందిన మెంబర్? ఆయన ఫ్లోర్ లీడరా?

డా. ఎం .వి .మైసూరారెడ్డి (కమలాపురం)ః ఆయన మాట్లాడడానికి మాపార్టీ ఎలౌ చేయలేదు, మాపార్టీ తరపున ఆయనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. He is elected on our party symbol.

శ్రీ వై.రామకృష్ణుడుః మేడమ్ స్పీకర్, ఒక్క ఫ్లోర్ లీడర్స్‌కు మాత్రమే అభిప్రాయాలను వ్యక్తం అవకాశం ఇవ్వాలన్నది సమంజసం కాదు . ఓవైసీగారు ఫ్లోర్ లీడర్‌కాదు, నోముల నర్సింయ్యగారు ఫ్లోర్

లీడర్ కాదు, వారు ఫ్లోర్‌లీడర్స్ కావడానికి అవకాశం రాలేదు . నర్సింహులుగారు తన వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పాలనుకుంటున్నారు కాబట్టి అవకాశం ఇవ్వాలని కోరతున్నాను .

డా. ఎం .వి .మైసూరారెడ్డిః మేడమ్ స్పీకర్, ఏ శాసనసభ్యునికైనా పార్టీలకు అతీతంగా మాట్లాడే హక్కు ఉంది, మాపార్టీ తరఫున నర్సింహులుగారిని ఎలౌ చేయడం లేదు, ఇదే సాంప్రదాయాన్ని మీరు కంటిన్యూ చేస్తారా? ఒక ఇండివిడ్యువల్‌కు మాట్లాడడానికి పర్మిషన్ ఇస్తారా?

మేడమ్ స్పీకర్ః ఏదైనా ఒక విషయంపై చర్చ జరుగుతున్నపుడు ఆ చర్చలో పాల్గొనడానికి ఎవరైనా మెంబర్ ఆసక్తి కనబరచినట్లయితే ఆయనను అనుమతించడం జరుగుతుంది, పార్టీల తరఫున మాట్లాడుతుంటే, ఆయా పార్టీలకు సమయాన్ని కేటాయించడం జరుగుతోంది .

SRI D. SRINIVAS: In the capacity of the Deputy Leader or our party, I spoke and I made a suggestion to the Government. Please don't compare me with other Members of the House. ఆయన ఏ పార్టీకి చెందిన మెంబరో చెప్పమనండి, చెప్పిన తర్వాత పర్మిషన్ యివ్వండి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్నిబట్టి చూస్తే, ఒక్క హౌస్ ప్రొసీడింగ్స్‌నే రికార్డు చేయడం కాదు, బి.ఎ.సి .ప్రొసీడింగ్స్‌ను కూడా రికార్డు చేయవలసివుంటుందని మీకు సబ్‌మిట్ చేస్తున్నాను . మీ ఛేంబర్‌లో డిస్‌కషన్ జరిగినపుడు రాజశేఖర్‌రెడ్డిగారు అడిగినట్లుగానే నేను చాలా కేటగారికల్‌గా చెప్పాను, రిప్లై కావాలని వారు అడిగారు, అయితే reply will be given only after completion of debate. I have categorically stressed on this point. సురేష్‌రెడ్డిగారు అక్కడ వున్నారు , దివాకర్‌రెడ్డిగారు కూడా వున్నారు. వీళ్లంతా కూడా విట్‌నెస్ . ఒకసారి డిబేట్ మొదలైన తర్వాత ఆ డిబేట్‌లో పార్టిసిపేట్ చేసే హక్కు ప్రతి సభ్యునికి కూడా ఉంటుంది . ఒకరి హక్కును మరొకరు కాలరాసే సాంప్రదాయం ఈ శాసనసభలోగాని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోగాని ఎక్కడా లేదు. డిబేట్ ఎప్పుడు పూర్తయితే అప్పుడు ముఖ్యమంత్రిగారు తప్పకుండా సమాధానం యిస్తారని ఆరోజు మీసమక్షంలోనే చెప్పాను. ఆవిధంగా నేనంటే, రాజశేఖర్ రెడ్డిగారు ఏమన్నారంటే, అయితే 14న కాకపోతే16, 17, 18 న కూడా చర్చించుకుందాం, వారు ఆమాట అన్నారో లేదో ఒక సారి వారు క్లారిఫై చేయాలి, లేకపోతే సురేష్‌రెడ్డిగారు క్లారిఫై చేయాలి . 16న వీలైతే ముఖ్యమంత్రిగారు

సమాధానం చెబుతారు, 16న వీలుకాకపోతే డిబేట్ ఎంతకాలం అయితే అంతకాలం ముఖ్యమంత్రిగారి రిప్లై ప్రొలాంగ్ అవుతుందని చెప్పాం . 14వ తారీఖున అందరూ మాట్లాడాలి, మా తరఫున 15మంది ఉన్నారు, మీతరఫున కూడా మాట్లాడే సభ్యులున్నారు, నోటీసులు కుడా యిచ్చారు, 20 మంది పైన సభ్యులున్నారు, వాళ్లందరూ మాట్లాడాలని సుస్పష్టం చేయడం జరిగింది. అపుడు రాజశేఖర్‌రెడ్డిగారు ఏమీ స్పందించలేదు, అయితే ఒకవేళ 14న కాకపోతే, 16, 17, 18 నాడు కూడా చర్చించుకుందాం, మాకు అభ్యంతరం లేదని అన్నారు. ఓ.కె. , మాకు కూడా అభ్యంతరం లేదని మేము సుస్పష్టంగా చెప్పడం జరిగంది, బహుశా గౌరవసభ్యులు ఆవిషయాన్ని మరచిపోయివుంటారు.

ఉ10.00

అదే విధంగా రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన విధానం చూశాము . బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి వీలు లేదు . రాజ్యంగ పరంగా ప్రవేశపెట్టే బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవద్దు , రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నాము, అదే విధంగా గ్రామసభలు జరగడానికి వీలు లేదు . శాసనసభ జరిగితే శాసనసభ జరగడానికి వీలు లేదు . అందుచేత ప్రజస్వామ్యంలో ఏదీ జరగడానికి వీలు లేదు . ఆయన అపోజిషన్ లీడర్‌గా మెయిడిన్ స్పీచ్ ఇచ్చినపుడు మేము చాలా కన్‌స్ట్రక్టివ్ పాలిటిక్స్ ప్లే చేస్తామన్నారు, నాకు అది బాగా గుర్తుకు వస్తుంది. కాని ఈరోజున గ్రామ సభలు, శాసనసభలు అడ్డుకోవడం , బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా అడ్డుకోవడం అనేవి వారి యొక్క డిస్ట్రక్టివ్ పాలిటిక్స్‌కు నిదర్శనమని గౌరవ సభ్యులకు ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను . ముందు చర్చ జరగనివ్వండి . చర్చ అయిన తరువాత ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు . కాని 12 గంటలకు బడ్జెట్ ప్రవేశపెడతామంటే , బడ్జెట్ ప్రవేశ పెట్టకుండానే, మీరు అది చేయండి, ఇది చేయండనే సాంప్రదాయం బాగా లేదు . బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత రిప్లై ఇస్తారు . తరువాత డిమాండ్ చేస్తారు . అప్పుడు ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడవలసిందిగా కోరుతున్నాను .

SRI K.R.SURESH REDDY (Balakonda): Madam Speaker, we want to set the records straight. But, unfortunately, the ఆనరబుల్ లెజిస్లేటివ్ మినిస్టరుగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు . ఆ రోజు హి ఈజ్ వెరీ క్లియర్ that I think very good healthy పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌ను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు మా లీడర్ చాలా స్పష్టంగా , క్లియర్‌గా చెప్పారు. We have to draw a limit to the discussion. The Opposition party is

ready to co-operate with the Government. In this connection, we have to draw a line and we have to fix some time limitation for the discussion. ఆ టైమ్ ప్రకారంగా మార్చుకుందాము . రవీంద్రనాథ్ రెడ్డిగారు ఆ రోజు పూర్తిగా మాట్లాడలేదు, కాబట్టి సోమవారం నాడు వారు పూర్తి చేసిన తరువాత మా పార్టీ నుంచి చాలా మంది మాట్లాడవలసిన వారు ఉన్నారు,మీ పార్టీ వారు మాట్లాడిన తరువాత గం .9 .3౦ నిమిషములకు వి విల్ డ్రా ఎ లైన్ . ఇటువంటి డిస్కషన్స్ వచ్చినపుడు వి కెనాట్ ప్రొలాంగ్ ది హౌస్ ఫర్ ఎవర్ . ఎందుకంటే ప్రజలు చూస్తున్నారు ముఖ్యమంత్రిగారి రిప్లై చాల అవసరం . మినిస్టరుగారు ఏమన్నారంటే మా మెంబర్స్ చాలా మంది మాట్లాడాలనే ఆలోచనతో ఉన్నారు . అటు వైపు, ఇటు వైపు మాట్లాడే వారు ఉన్నారు . ఈ విధంగా కొనసాగించాలంటే నాలుగు రోజులు ఏమిటి? నలభై రోజులు చర్చించండి అని చెప్పడం జరిగింది . Our Leader has very categorically stated that we would definitely co-operate with the Government. When the Opposition Parties are willing to co-operate with the Government, the Government is not coming forward to co-operate with us. It is very very unfortunate. ఇపుడు చాలా స్పష్టంగా కనపడుతుంది బడ్జెట్ కంటే ముందు ముఖ్యమంత్రిగారి రిప్లై ఎందుకు అవసరం అనే విధంగా చెప్పారు . అంటే Whatever the Hon'ble Chief Minister gives reply, it will definitely reflect in the budget. బడ్జెట్ తరువాత ఎలా చర్చ చేస్తారు? If the budget is a constitutional necessity, its initiation by the Opposition Parties is also necessary. What we would like to know is that let the Hon'ble Chief Minister give his reply. బడ్జెట్ పెట్టడం ఆనవాయితీ . తరువాత దాని మీద మాట్లాడాలి . బడ్జెట్ మీద ఆరు రోజులు చర్చ జరగాలి . మరో వైపు పవర్ పైన చర్చ అంటే ఎలా?

శ్రీ వై .రామ కృష్ణుడుః ఇపుడు బడ్జెట్ గురించి గౌరవ సభ్యులు చెబుతున్నారు. అసలు బడ్జెట్‌లో ఏముందో ఎవరికి ఏమి తెలుసు? బడ్జెట్ ప్రజెంటేషన్ చేసిన తరువాత దానిలో ఏమి ఉందో తెలుస్తుంది, అప్పుడు వారు రియాక్ట్ అవ్వవచ్చు . రెండవది టైమ్ గురించి చెబుతున్నారు. రెండు రోజులు డిబేట్ జరిగింది . రెండు రోజులలో అయిదు గంటలు ప్రధాన ప్రతిపక్షం వారు తీసుకున్నారు . రోజుకు ఐదు గంటలు శాసనసభ జరుగుతుంది . ఒకరోజు ప్రత్యేకంగా ప్రతిపక్షానికి వెళ్లింది. ఇంకొక రోజు బిజెపి, ఒవైసీ, నర్సింహులు, మా సభ్యులు ముగ్గురు మాట్లాడారు . ప్రపోర్షనేట్‌గా టైమ్ చూసుకోండి ఎవరు ఎక్కువ మాట్లడారో? ఎవరు ఎక్కువ సమాయాన్ని తీసుకున్నారో తెలుస్తుంది . ఎక్కువ సమయం తీసుకొని మాకు ఇంకా టైమ్ అక్కరలేదు, మీరెవరు మాట్లాడకండి, మాట్లాడింది సరిపోయింది . కాంగ్రెసు వారు ముగ్గురు మాట్లాడితేనే సరిపోతుందా? పది మంది ఎందుకు పేర్లు

ఇచ్చారు? వారు మాట్లాడవలసిన అవసరం లేదా? రెండు నెలలు యాజిటేషన్ చేసి, శాసనసభలో చర్చ పెడితే మేము ఎవరం కూడా మాట్లాడం మాకు సమాధానం ఒక్కటే కావాలని అడగటం సాంప్రదాయం కాదు . చర్చ కొనసాగనివ్వండి . ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతారు . సమాధానాన్ని బట్టి మీరు రియాక్ట్ అవ్వ వచ్చు . దటీజ్ కాల్డ్ పార్లమెంటరీ డెమోక్రసీ .

మేడమ్ స్పీకర్: ఇప్పుడు చర్చ ప్రారంభిద్దాము . పదకొండవ తేది హౌస్ అడ్జర్న్ అయిన తరువాత నా ఛాంబర్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచినపుడు లీడర్ ఆఫ్ ది అపోజిషన్, దివాకర్ రెడ్డిగారు, సురేష్ రెడ్డిగారు, ఇంద్రసేనా రెడ్డిగారు,నర్సింహయ్యగారు, మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్ మరియు మినిస్టర్ ఫర్ రెవిన్యూ కూడా ఉన్నారు . ఫ్లోర్ లీడర్స్ అందరూ పార్టిసిపేట్ చేశారు . చర్చలో వారి వారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది . ఇంద్రసేనారెడ్డిగారు, సురేష్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఒక గంట అందరికీ డిస్కషన్‌కి అవకాశం ఇవ్వండి . తరువాత రిప్లైకి రెండు గంటలు, క్లారిఫికేషన్స్ ఉంటే ఒక ఆఫ్ యాన్ అవర్ సరిపోతుంది. తరువాత 12 గంటలకు బడ్జెట్ ప్రజెంట్ చేయడం జరుగుతుంది అనేది వాస్తవం . కాని తరువాత డిస్కషన్‌లో లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు మాట్లాడవలసిన వాళ్లు ఉన్నారని చెప్పగానే, దివాకర్ రెడ్డిగారు మా దగ్గర కూడా మాట్లాడవలసిన వాళ్లు ఉన్నారని అన్నారు . మాట్లాడవలసిన సభ్యులు ఉన్నారు కాబట్టి , వారు కూడా మాట్లాడాలి అని చెప్పిన తరువాత తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, 14వ తేది 12 గంటల వరకు చర్చ జరిగిన తరువాత 12 గంటలకు బడ్జెట్ ప్రజెంటేషన్ అయిపోయిన తరువాత 16వ తేదీ కూడా క్వశ్చన్ అవర్ లేకుండా డిస్కస్ చేద్దామని అన్నారు . బడ్జెట్ డిస్కషన్ ఆరు రోజులు చేయాలని చెప్పినపుడు, నామినల్‌గా రెండు మాటలు చెప్పి చర్చలోకి వెళదాము తరువాత ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారు . 16,17,18 తేదీలలో చర్చించినా మాకు ఎటువంటి అభ్యంతరం లేదని రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. 16వ తేదీన క్వశ్చన్ అవర్ లేకుండా ఎంతవరకు జరిగితే అంత వరకు డిస్కషన్ చేద్దామని అనుకున్నాము . ఆ తరువాత ముఖ్యమంత్రిగారు రిప్లై ఇవ్వడం జరుగుతుంది అని ఆ రోజు నిర్ణయం తీసుకోవడం జరిగింది . ఆ రోజు రవీంద్రనాథ్‌రెడ్డిగారు సగంలో ఆపారు కాబట్టి రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను .

డా .వై .ఎస్ .రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు 15 మంది మాట్లాడాలి అన్నప్పుడు, 30 మంది మా వాళ్లు మాట్లాడాలి అని సర్‌కాసిక్‌గా చెప్పడం జరిగింది . మీకు అది అర్థం కాకపోతే మేము ఏమి చేయలేము .ఈరోజు బడ్జెట్ ప్రజెంటేషన్ ఉంది కాబట్టి మా హక్కులు కాపాడండి

అని ప్రజలు అడుగుతున్నారు . అందుకని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది . ఏ మేరకు సబ్సిడీ ఇస్తున్నారో వారి సమాధానంలో చెప్పాలి . ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ఎఫిషియెన్సీ పెంచిన తరువాత అయినా పెంచిన రేట్లను తగ్గించి , అవసరమైన మేరకు సబ్సిడీలు బడ్జెట్‌లో ప్రజెంట్ చేస్తున్నారా, లేదా అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఖచ్చితంగా కావాలని అడుగుతున్నారు . బడ్జెట్‌లో పెట్టిన పద్దులే సరిగా ఖర్చు కావడం లేదని తేటతెల్లం అయింది . మీరు రాష్ట్ర ప్రజలకు సహాయం చేస్తామంటే నమ్మటం అంటే చెవిలో పువ్వు పెట్టుకోవడమే తప్ప ఇంకొకటి కాదు . మేము అటువంటి అన్యాయాలను, అటువంటి సత్యదూరమైన మాటలను నమ్మటానికి సిద్ధంగా లేము . విద్యుత్ విషయమై తేల్చి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు, ఎక్కువ సమయం కూడా అవసరం లేదు . రెండు నిమిషాలలో చెప్పవచ్చు. రోల్ బ్యాక్ చేస్తున్నారా, లేదా ? ఇప్పటి వరకు డిస్కస్ చేశాము . వడ్ల గింజలో బియ్యపు గింజ మాత్రమే .

ఉ 10.10

ఎంత సేపు డిస్కస్ చేసినా వడ్లగింజలో బియ్యం గింజలా డిస్కషన్ కాదు . ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి .వారు రోల్ బ్యాక్ చేస్తే వచ్చే క్రెడిట్ నూటికి నూరు పాళ్లూ వారే తీసుకుంటే ఎలా?

మేడమ్ స్పీకర్‌: మనం ఆనాడు నా ఛాంబర్స్‌లో డిస్కస్ చేసినప్పుడు మీరు ఈ విషయాన్ని రైజ్ చేయలేదు. చేసిఉంటే శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు ఏ నిర్ణయాన్ని తీసుకొని చెప్పేవారో , నేను ఏమి చెప్పేదానినో .

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః ఆరోజు వారన్నారు, నేను ముఖ్యమంత్రితో మాట్లాడి మళ్లీవస్తానన్నారు. సరే మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండని అనుకున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః 16వ తేదీనాడు టెక్నికల్‌గా నేను బడ్జట్ మీద మాట్లాడతాను, తరువాత సి.యం. రిప్లయ ఇస్తారన్న మాట అన్నారా? లేదా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః వారు లెక్కలేకుండా మాట్లాడుతూఉంటే మేమూ మా ఇష్టంవచ్చినవారి సహకారంతో మాట్లాడాము . వారికి తెలుసు. మాకు అవకాశం ఇవ్వరా? వారు సర్‌కాస్టిక్‌గా మాట్లాడడానికి ఇది ఏమిటి? ఎప్పుడయినా ఇటువంటి విషయాలు టైమ్ లిమిట్ ఫిక్స్ చేసుకోవాలి. అదే

విషయం రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతున్నారు, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ మాత్రం ఒప్పుకోవడం లేదుఅని మీరు అన్నారు. దానిని మీరు గుర్తుచేసుకోండి. రెండు,మూడు సార్లు రెట్టించి అడిగితే నేను మా ముఖ్యమంత్రిని అడుగుతానని అన్నారు. అయితే నేనూ ప్రజలను అడిగివస్తానన్నాను. వారికి ముఖ్యమంత్రిగారు గొప్పవారయితే, నాకు నా ప్రజలు జవాబుదారులు. అందుకే ప్రజలను అడగడానికి ఊళ్లకు వెళ్లాము. జిల్లాలకువెళ్లి ప్రజలను అడిగితెలుసుకున్నాము . ప్రజలంతా తమ హక్కులను కాపాడమంటున్నారు. వారి హక్కులు కాపాడడంతప్ప మేము ఇక్కడ ఏమి చేయడంలేదు. ఏమి చేసినా నూటికి నూరు పాళ్లూ ప్రజల హక్కులను కాపాడడంకోసం ప్రతిపక్ష నాయకులుగా ఇక్కడ ఉన్నాము. వేరే ఏమి కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః విత్ డ్యూ రెస్పెక్ట్ టు అపొజిషన్ లీడర్ అండ్ అదర్స్, ఆనాడు ఎవరయితే స్పీకర్‌గారి ఛాంబర్స్‌లో ప్రెజంట్ అయినారో అందరూ అక్కడ మాట్లాడినప్పుడు సర్‌కాస్టిక్‌గా మాట్లాడుకున్నాము. దయచేసి అటువంటి సర్‌కాజంఅనేది తీసివేయాలి. సీరియస్‌గా మాట్లాడాలి. లేదా సర్‌క్యాస్టిక్‌గా మాట్లాడినా, వ్యతిరేకించి మాట్లాడినా ఎలా మాట్లాడినా అల్టిమేట్‌గా ఒక నిర్ణయం తీసుకుంటాము. ఆ నిర్ణయం, అజెండా, ఇది కార్యక్రమంఅని స్పీకర్ నోటితో చెప్పిన తరువాత దానిని కూడా సర్‌క్యాస్టిక్‌గా తీసుకోము. ఇంతకుముందు మాట్లాడినప్పుడు చెప్పాను. బి.ఏ.సిలో, కొన్ని మీటింగులలో జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ అప్పుడు విడియోటేప్స్,రికార్డింగ్, ఆడియో,వీడియో ఉండవు. జంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లో కాగితాలు, స్టాంపులు, వ్రాసుకోవడం ఉండదు. ఏది మాట్లాడినా దానికి కట్టుబడి ఉంటాము. వారు పెద్దవారు, వారు చెప్పినట్లుగా అంటే మా సభ్యులు అడిగినా కూడా మావాళ్లను ఆపాము. లేకుంటే భోజనం చేయకుండా ఇంకో గంట కూర్చుని ఉండేవారము. మనం మాట్లాడినదానికి మనం కట్టుబడి ఉండాలి. లేకుంటే ఇంకోసారి ఇంకొకరు ఏమిటనే పరిస్థితి వస్తుంది. అలా కాకుండా ఏమి నిర్ణయం తీసుకున్నామో దానికి కట్టుబడి ఉండాలి అని నా అభిప్రాయము.

డా. వై .ఎస్. రాజశేఖరరెడ్డిః మొన్న కూడా నేను ఈకరెంటు ఛార్జ్ డిస్కషన్ ఇనిషియేట్ చేసేప్పుడు చాలా క్లియర్‌గా ముఖ్యమంత్రిగారిని మాట నిలబెట్టుకున్నందుకు అభినందిస్తున్నామని అన్నాను.....

ః అంతరాయం ః

శిబిచక్రవర్తి, అపర హరిశ్చంద్రుడు, శ్రీరామచంద్రుడిలాంటివాడు ముఖ్యమంత్రి అంటే కూడా ప్రతిపక్షపార్టీవారు చప్పట్లుకొట్టారు. కాని అక్కడికి, ఇక్కడికితేడా ఏమిటంటే ఆ కాలంలో వారంతా తాము చెప్పిన మాటలను నిలబెట్టుకోడానికి కష్టపడ్డారు. కాని ఈ కాలానికి చెందిన చంద్రబాబునాయుడు కేవలం ప్రజలను కష్టపెట్టడంకోసం తన మాట నిలబెట్టుకున్నాడుఅంటే దానికీ చప్పట్లు కొట్టారు. ....

ःఅంతరాయంః

మాకు మాట్లాడడానికి మైక్ ఇవ్వరా? మాట్లాడుతూ ఉంటే మధ్యలో కట్ చేస్తే ఏలా? మా గొంతులు నొక్కుతున్నారు.

మేడమ్ స్పీకర్ ః నేను మైక్ ఇస్తున్నాను, కట్ చేయడం లేదు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డిః ఎప్పుడయినా పార్లమెంట్‌లో అపోజీషన్ లీడర్ మాట్లాడేటప్పుడు మైక్ కట్ అయ్యిందేమో కనుక్కోండి. కొత్త కొత్త సాంప్రదాయాలు చెబుతున్నారు. క్లియర్‌గా చెబుతున్నాము. ఆరోజు హౌజ్‌లో చెప్పాము. మీ దగ్గర చెప్పాను. బడ్జట్‌కి ముందు ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలన్నాను. ఈ విషయాన్ని పూర్తిగా డైల్యూట్ చేయడంకోసం వారు లెక్కలేనట్లుగా మాట్లాడితే మేము సర్‌క్యాస్టిక్‌గా మాట్లాడవలసి వచ్చింది. మరొకటి కాదు.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా , బి.ఏ.సి మీటింగ్‌లో జరిగిన వివరాలు చాలా స్పష్టంగా ఇంద్రసేనారెడ్డిగారు చెప్పారు. ఇంకొంచెం ముందుకు వెళ్లి చెబుతాను. ఎందుకంటే, ఒకసారి ఏదయినా చర్చిద్దామని అనుకుంటే దానిని పూర్తిగా చర్చించాలి. 16, 17, 18 తేదీలలో పెట్టుకుందాము, మాకు అభ్యంతరం లేదన్నప్పుడు నేను ఒక ఇష్యూ రెయ్జిజ్ చేసాను. ముందుగా ఒప్పుకున్నారు. తరువాత రెండవ ప్రాబ్లవ్ వస్తుంది. బడ్జట్ పెట్టిన తరువాత 6 రోజులు డిస్‌కస్ చేయాలి. రూల్స్ ప్రకారంగా లేకపోతే రూల్ వాయిలేట్ అవుతుంది. ప్రాబ్లమ్ వస్తుందని అంటే ప్రతిపక్షనాయకులు ఒకటే చెప్పారు. ఫార్మల్‌గా ఓపెన్ చేద్దాము, ఒక నిమిషం అయిన తరువాత డిబేట్ కంటిన్యూ చేద్దామని అన్నారు. దానికి క్యాటగారికల్‌గా ఒప్పుకున్నాము. 6 రోజులు డిస్‌కషన్ కావాలి. ఒకవేళ బడ్జట్‌మీద టోటల్ డిస్‌కషన్ జరిగితే అన్ని సబ్జక్స్ మీద డిస్‌కస్ చేద్దాముఅని అనుకొన్నాము. హస్‌లో 9.30 లోపల పెడితే ఒక విధంగా ఉంది. అలా కాకుండా గం . 8.30కి మొదలు పెడితే 9.30కి

మాట్లాడనివ్వలేదు. ఇది సాంప్రదాయం కాదు. మన పార్లమెంటరీ ప్రాక్టీసులో ఒక డిబేట్ అయిన తరువాత రిప్లయి అయ్యేవరకు అది కంటిన్యూ చేయవలసిన అవసరం ఉంది, ఇది ఒకటి. రెండవది, ఇవి చేస్తూ ఉంటే అందరికి అనుమానం వస్తుంది. పూలు జె.సి.దివాకరరెడ్డిగారు తీసుకువచ్చి రాజశేఖరరెడ్డిగారి చెవిలో పెట్టారు. మాకు అర్థం కాలేదు. మేము పూలు పెట్టలేదు. దివాకరరెడ్డిగారు రాజశేఖరరెడ్డిగారి చెవిలో పెట్టారు. ఆయన మిగతావారి చెవిలోపెట్టారు. వారికివారు పెట్టారు. ఇక్కడ డిస్కస్ చేస్తే ఎలా?

ః అంతరాయం ః

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి)ః సభ అయిన తరవాత తమరి ఛాంబర్స్‌లో మేమంతా కలిసాము. మేము చాల స్పష్టంగా చెప్పాము. ఒకటిన్నరకి ముఖ్యమంత్రిని సమాధానం చెప్పమంటే రామకృష్ణుడుగారు మావాళ్లు 15 మంది మాట్లాడాలన్నారు. వారలా సర్‌కాస్టింక్‌గా అన్నారు. నేను కూడా మా వాళ్లు 30 మంది మాట్లాడేవారున్నారని అన్నాను. ఈనాడు ముఖ్యమంత్రి ఒక మాట చెబితే సరిపోయేది. ఒక నిమిషానికి రు.5,౦౦౦ వృధా చేస్తున్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి ఒకమాట చెప్పవచ్చుకదా? అవును, కాదు అంటే అయిపోయేది. మేము రోల్‌బ్యాక్ అవుతున్నాము, లేకపోతే తగ్గిస్తున్నామని ఒక్కమాట చెబితే బాగుండేది. దాని ప్రకారంగా అడ్జస్ట్ చేసుకొని 12 గంటలకు బడ్జట్ ప్రవేశపెట్టుకోవచ్చు.

ఉ.10.20

ఆ విధంగా కాకుండా గంటల తరబడి 70 రోజుల పాటు బయట డిస్కషన్ జరిగింది, లోపల రెండు రోజులు డిస్కషన్ జరిగింది. ఎవరు ఏది మట్లాడినా అవే ఫిగర్స్ , అదే డిస్కషన్. ఇప్పటికయినా మించిపోయింది లేదు. ముఖ్యమంత్రి గారు ఇప్పుడయినా రోల్ బ్యాక్ అవుతున్నాము, లేదా ఈ పది రూపాయలు తగ్గించాము, ఈ రెండు రూపాయలు తగ్గించాము అని చెబితే సరిపోతుంది . దాని ప్రకారం రామకృష్ణుడు గారు అడ్జెస్ట్ చేసుకుంటారు. వారి కాగితాలలో అంకెలు సరిచేసుకోవచ్చు. అది చెప్పకుండా ముఖ్యమంత్రి గారు చూస్తూ కూర్చుంటే, ఎవరేం చేస్తారు?

మేడమ్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారూ చెప్పండి.

( ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను జవాబు చెప్పడం లేదు. అప్పీల్ చేస్తున్నాను. రన్నింగ్ కామెంటరీ తగ్గించండి. అనవసరంగా అనకూడదు. లిమిటేషన్స్ ఉంటాయి. దివాకర రెడ్డి గారు ఒక మాట చెప్పారు. చాలా స్పష్టంగా సమయం వృధా అయింది అన్నారు. రెండు గంటలు అవుతోంది, సభా సమయం వృధా చేస్తున్నాము అని అన్నారు. అపోజిషన్ లీడర్ గారు మాట్లాడుతూ డిస్కషనే అనవసరం అన్నట్లు , నేను జవాబు చెప్పడం కుడా అనవసరం అన్నట్లు మాట్లాడారు. వారు మాత్రం రెండున్నర గంటలు మాట్లాడారు. మిగతా ఎవరు మాట్లాడినా డిస్కషన్ అనవసరం, జవాబు చెప్పడం అనవసరం అన్నట్లు మాట్లాడతారు. మైసూరారెడ్డిగారయితే ఒక సారి గంట మాట్లాడారు. సభను రిక్వెస్ట్ చేస్తున్నాను. రవీంద్రనాథ రెడ్డిగారు వెయిటింగ్‌లో ఉన్నారు. ఆయన మట్లాడడానికి లేవడం, కూర్చోవడం, మట్లాడలేకపోవడంగా ఉంది. మాట్లాడడానికి చాల అవస్థ పడుతున్నారు. అందరూ కూడా ఆలోచించాలి. ఇప్పటికే 10.30 గంటలయింది. రెండు గంటలు వృధా అయింది. మీరు ఒక రూలింగ్ ఇచ్చారు. సభలో ఒక్కొక్కసారి అపోజిషన్ లీడర్ గారు సర్‌కాస్టిక్‌గా మాట్లాడారు అంటున్నారు. మేమందరం చూస్తూ ఉండగానే దివాకర రెడ్డిగారు రాజశేఖర రెడ్డిగారి చెవిలో పూలు పెట్టారు. అందరి చెవిలో పెడుతున్నారు. మేము కుడా చూశాము, ఇదేమిటని.

( కాంగ్రెస్ పక్షం నుండి అంతరాయం)

డా. పి శంకర రావు (షాద్‌నగర్)ః మేము కాదు, ముఖ్యమంత్రిగారే ప్రజలకు పెడుతున్నారు.

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట్) పబ్లిక్‌కి పూలు పెడుతున్నారు. గ్రామాలకు వెళ్లండి, చెప్పుదెబ్బలు తింటారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను అందరినీ కోరుతున్నాను. రూల్ ప్రకారం డిస్కస్ చేద్దాము. నేను ఎప్పుడయినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. బడ్జెట్‌లో ఏముందో చూడకుండానే అంటున్నారు. చూస్తే ఇంకా అర్థం అవుతుంది. ఎంత పెట్టారో, వివరాలు ఏమిటో తెలుస్తాయి.ఇంకా ఎఫెక్టిగామాట్లాడే అవకాశం ఉంటుంది. దయచేసి సభను హుందాగా నడపాలని

కోరుతున్నాను. వారు అన్ని విధాలుగా సమర్థులు. వారి చెవిలో వారే పూలు పెట్టుకుంటారు. వేరే వారికి పెడతారు. దయచేసి సహకరించాలి. సభాగౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మాట్లాడే అవకాశం ఉంటుంది. దయచేసి సభను హుందాగా నడపాలని కోరుతున్నాను. వారు అన్ని విధాలుగా సమర్థులు. వారి చెవిలో వారే పూలు పెట్టుకుంటారు. వేరే వారికి పెడతారు. దయచేసి సహకరించాలి. సభాగౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

(ఇంటరప్షన్స్)

డా. ఎం .వి. మైసూరా రెడ్డిః ఒక్క నిమిషం మేడమ్ . మీరు ఇచ్చే రూలింగ్ మీద మాకు గౌరవం ఉంది. ఇంద్రసేనారెడ్డిగారు బి. ఎ. సిలో మాట్లాడిన విషయాలు చెప్పారు. దానికి కట్టుబడి ఉండాలి అన్నారు. నేను అనేది సభా హక్కుల నోటీసు ఇచ్చాము. రికార్డులో ఉంది. ముఖ్యమంత్రిగారు వ్యవసాయ దారులకు పెంచము అని రెగ్యులేటరీ బిల్లు పెట్టినప్పుడు చెప్పారు. అప్పుడు బడ్జెట్‌లో అశోక్ గజపతిరాజుసగారు కూడా రేట్లు పెంచము అని చెప్పారు. రికార్డులో ఉంది ఆ మాటలను చెప్పమని అంటున్నాము. చెప్పమనండి. ప్రజలందరికీ వారు చెవిలో పూలు పెడతారా?

మేడమ్ స్పీకర్ః సభ్యులు సహకరించాలి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇప్పటికే సమయం చాలా అయింది. డిస్కషన్‌చేసుకోవాలి. ఆ రోజున ప్రివిలేజ్ నోటీసు ఇచ్చినప్పుడు తమరు చెప్పారు. ఎగ్జామిన్‌చేసి, నిర్ణయం తీసుకుంటానని అన్నారు. తమరికే నిర్ణయం వదిలివేయడం జరిగింది. మైసూరారెడ్డిగారు అన్నారు. కౌల్ అండ్ షక్దర్ పేజి 261 చూడమనండి.

‘ Non-implementation of an assurance given by a Minister on the Floor of the House is neither a breach of privilege nor contempt of the House.'

అంత స్పష్టంగా ఉంది. నేను ఆ రోజునే చెబుదామని ప్రయత్నం చేశాను. ఎగ్జామిన్‌చేసి నిర్ణయం తీసుకుంటానని తమరు ఎప్పుడైతే అన్నారో, అప్పుడు నేను రెయిజ్ చెయ్యలేదు. మీరే నిర్ణయించాలి.

(ఇంటరప్షన్స్)

SRI ASADUDDIN OWAISI: Madam, is Kaul and Shakdhar authority?

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. I am not allowing anything.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి: చిన్న క్లారిఫికేషన్. శాసన సభ వ్యవహారాల మంత్రి గారు కౌల్ అండ్ షర్దర్ కోట్ చేస్తూ ప్రివిలేజ్ క్రిందకు రాదు అంటున్నారు. మేము అడిగేది, దానిని ప్రక్కకు పెట్టండి.బి.ఎ.సిలో అపోజిషన్ వారు చెప్పింది రికార్డులో ఉంటే తప్పు నిలబడదు అనే కదా వారు అనేది? మేము సర్కాస్టిక్‌గా అన్నామో, నిజంగానే అన్నామో అర్థం చేసుకోకుండా ఉన్నారు. రికార్డులో లేనివి ప్రక్కకు పెట్టండి. రికార్డులో ఉన్న వాటి సంగతేమిటి? యధాతధంగా ఇప్పుడు వాటిని ముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటే సమస్య లేదు. రెగ్యులేటరీ అధారిటీ బిల్లు పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు చాల కేటగారికల్‌గా చెప్పారు. ఎట్టి పరిస్థితిలోను కరెంటు రేట్లు పెంచే సమస్య లేదు అన్నారు. బడ్జెట్ స్పీచ్‌లో అశోక్ గజపతిరాజుగారు కూడా అంతే క్యాటగారికల్‌గా చెప్పారు. మిగతా దేశాలలో ఈ రకంగా ప్రైవేటైజ్ చేసినప్పుడు, రీస్ట్రక్చర్ తరువాత రేట్లు తగ్గాయి అన్నారు. ఇప్పుడు తగ్గడం సరే, పెంచవద్దు అంటున్నాము. దయచేసి దానికి సమాధానం చెప్పమనండి.

SRI ASADUDDIN OWAISI: Madam, the Honourable Member has given a privilege motion and you have accepted it. What right the Legislative Affairs Minister has got to comment on it ? How can he say that it is not a breach of privilege? You have taken note of it. He has no right to comment on it. Being the Legislative Affairs Minister it is not good on his part and it is not a good practice. He is quoting Kaul and Shakdhar. Is Kaul and Shakdhar authority. How can he comment on the privilege motion. You have accepted the privilege motion notice. My question is how can he comment on it?

SRI Y. RAMAKRISHNUDU: I request the Honourable Members to take the minutes of the House with regard to what I have spoken. I have spoken quite categorically about the privilege motion.

SRI ASADUDDIN OWAISI: It is left to you. How can he comment on it?

MADAM SPEAKER: Please resume your seat.

శ్రీ వై. రామకృష్ణుడుః మైసూరారెడ్డిగారు ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై తమరు ఎగ్జామిన్ చేస్తామన్నారు. ఎగ్జామిన్ చేసి చెప్పే బాధ్యత తమరి మీద ఉంది .

( ఇంటరప్షన్స్)

ఆ మాటే చెప్పాను తప్ప తమరి మీద నేను ఏమీ అనలేదు.

ఉ. 10.30

రెండవది ప్రివిలేజ్ క్రింద వస్తుందా, లేదా అంటే ఆ రోజునే చెప్పదలచుకున్నాను. కాని చెప్పలేదు. ఎందుచేతనంటే తమరు నిర్ణయం చేయాలి కాబట్టి నేను చెప్పలేదు. కాని మైసూరా రెడ్డి గారు మళ్లీ రెయిజ్ చేశారు. కాబట్టి కౌల్ అండ్ షక్దర్ ఏది చెప్పారో అది మాత్రమే హౌస్ ముందు ఉంచడం జరిగింది తప్ప మరొకటి కాదు.

(అంతరాయం)

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డిః సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. నా పేరు చెప్పి నేను చెప్పని విషయాన్ని చెప్పి వారు తప్పు దోవ పట్టిస్తున్నారు. కాబట్టి నేను ఎక్స్‌ప్లెయిన్ చేయాలి కదా?

మేడమ్ స్పీకర్ః నో. మైసూరా రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. మీకు ఆల్‌రెడీ ఆపర్చ్యునిటీ ఇచ్చాను. కూర్చోండి.

(అంతరాయం)

డాక్టర్ ఎం . వి. మైసూరా రెడ్డిః నా హక్కును పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేను.

శ్రీ డి.నాగేందర్ః మాకు మైకు ఇవ్వండి , మీరు మా రెస్క్యూకి రావాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః దయచేసి వినండి. మైసూరా రెడ్డి గారూ, మీరు సీనియర్ సభ్యులు. మీకు నేను అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

డాక్టర్ ఎం . వి. మైసూరా రెడ్డిః సమ్ కాంటెక్స్ట్ ఉంది, సబ్జెక్టు ఉంది అని మాట్లాడుతున్నాను. నన్ను ఒక్క నిముషం చెప్పనివ్వండి. టేక్ ది రికార్డ్స్.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. మైసూరా రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

డాక్టర్ఎం .వి.మైసూరారెడ్డిః మేడమ్. నేను రికార్డులలో లేనివిషయాల గురించి చెప్పడం లేదు. ప్రివిలేజ్ ఔనా కాదా అన్న విషయం నేను అడగలేదు.

మేడమ్ స్పీకర్ః మైసూరా రెడ్డి గారూ, నేను అందుకే మీకు ఆపర్చ్యునిటీ ఇచ్చాను. మీరు మాట్లాడవలసినది మాట్లాడారు.. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

నాగేందర్ గారూ, కూర్చోండి. వారు సీనియర్ సభ్యులు. వారిని మాట్లాడనివ్వండి. నేను రికార్డులు చూస్తాను. కూర్చోండి.

డాక్టర్ ఎం .వి . మైసూరా రెడ్డిః ప్రివిలేజ్ ఔనా కాదా అనేదాని మీద కాదు. ఒవైసీ గారు మాట్లాడుతూ మంత్రి గారు ''కౌల్ అండ్ షక్దర్''ను మెన్షన్ చేస్తూ ప్రివిలేజ్ కాదని చెప్పడాన్ని ఒప్పుకోలేదు. కాని నేను చెప్పేది ఏమంటే రికార్డ్‌లో ఉన్న విషయాలను ఇంప్లిమెంట్ చేయాలి. అది చాలు. అంతవరకే నేను చెప్పింది. ప్రివిలేజ్ ఔనా, కాదా అని నేను ఇప్పుడు అడగలేదు. సంప్రదాయాలను పాటించాలి కదా? ప్రివిలేజ్ ఔనా కాదా అన్న విషయం కాదు. రికార్డులో చెప్పిన విషయాలు పాటించమని అడుగుతున్నాను.. ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని పాటించమని అడుగుతున్నాను. అశోకగజపతి రాజు గారు చెప్పినదానిని, క్యాబినెట్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలను ఈ ఆగస్టు హౌస్‌లో పాటించమని అడుగుతున్నాను. హౌస్‌లో జరగని విషయాల గురించికాదు. హౌస్‌లో జరిగిన విషయం గురించే అడుగుతున్నాను.

మేడమ్ స్పీకర్ః దయచేసి సభ్యులు చర్చను కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. రవీంద్రనాథ్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

(అంతరాయం)

SRI K.R.SURESH REDDY: I request you to give a ruling, Madam.

.

SRI J.C.DIWAKARA REDDY: Madam, we have no objection to Sri Ravindranatha Reddy's speaking.

మేడమ్ స్పీకర్ః దివాకర రెడ్డి గారూ, కూర్చోండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఐ కాల్డ్ రవీంద్రనాథ్‌రెడ్డి గారు.

(అంతరాయం)

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డిః మేడమ్, రెండు గంటల తరువాత ఔటర్ స్టేషన్‌నుంచి స్టేషన్‌లోకి రప్పించినందుకు వారికి........

SRI ASADUDDIN OWAISI: Madam, as I suggested, it will be in the fitness of things if the Hon'ble Chief Minister replies before the presentation of the

Budget. But this whole debate has turned into a farce. As a protest, our party is walking out.

{Sri Asaduddin Owaisi along with his party members staged a walk-out}

SRI J.C.DIWAKARA REDDY: We have no objection if Sri Ravindranatha Reddy speaks. But we want to know categorically from the Hon'ble Chief Minister before the presentation of the Budget.

మేడమ్ స్పీకర్: చర్చ కొనసాగనివ్వండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి: మేము మొదటి నుంచి చెబుతున్నాము. రవీంద్రా రెడ్డి గారు మాట్లాడేదానికి మాకు అభ్యంతరం లేదు. మేము రెండు గంటల నుంచి అడుగుతున్నాము. ఇప్పటికి కూడ క్యాటగారికల్‌గా చెప్పలేదు.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి: నాకు ఇంకా గ్రీన్ సిగ్నల్ దొరకలేదు.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి: రవీంద్రా రెడ్డి గారు మాట్లాడిన వెంటనే ముఖ్యమంత్రిగారు రిప్లయ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. బిఫోర్ బడ్జెట్ తప్పనిసరిగా రిప్లయ్ ఇవ్వాలి.

(అంతరాయం)

ఇవ్వకపోతే కుదరదు. ఇంకో విషయాన్ని ఎలా చేసే సమస్య రాదు. ముఖ్యమంత్రిగారు బడ్జెటు కంటే ముందు రిప్లయ్ ఇవ్వాలి. లేకపోతే ఇది సబబు కానే కాదు. రవీంద్రనాథ్‌రెడ్డి గారిని మాట్లాడ నివ్వండి. వారు మాట్లాడిన తరువాత ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు. ఆ విధంగా ఇవ్వకపోతే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడిన తరువాత కూడ ఇదే సమస్య మళ్లీ వస్తుంది. ఏదో ఒకటి చేయకపోతే మళ్లి ఇదే సమస్య పునరావృతం అవుతుంది.

శ్రీ వై రామకృష్ణుడు: ప్రతిపక్ష నాయకులకు ఇది సరయిన పద్ధతి కాదు. హౌస్ ఏ విధంగా జరగాలి, ఎవరు మాట్లాడాలి, ఎవరు మాట్లాడకూడదు, ఎవరు మాట్లాడిన తరువాత ఎవరు రిప్లయ్

ఇవ్వాలి అనేది చైర్ నిర్ణయించాలి తప్ప వారు చెప్పేది కాదు. అది సభా సంప్రదాయాలకు వ్యతిరేకం . అటువంటి పద్ధతిలో ఫ్లోర్ లీడర్ గారు ఆ విధంగా మాట్లాడడం సంప్రదాయం కాదు. రవీంద్రనాథ్‌రెడ్డి గారు మాట్లాడిన తరువాత ఇప్పుడు కంప్లీట్‌అయితే ఇప్పుడు రిప్లయ్ ఇస్తారు. లేకపోతే ఎల్లుండి కంప్లీట్ అయితే ఎల్లుండి ఇస్తారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు కూడ ప్రొటెస్ట్ చేస్తారా? ప్లీజ్ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇంకా చాలా మంది సభ్యులు చర్చలో పాల్గొనాలనే ఉద్దేశంతో తమ పేర్లను ఇవ్వడం జరిగింది. అందుకని రవీంద్రనాథ్‌రెడ్డి గారు మాట్లాడిన తరువాత మిగిలిన సభ్యులు కూడ మాట్లాడుతారు. 12 గంటలకు బడ్జెటు ప్రెజెంటేషన్ ఉంటుంది. 12 గంటల వరకు ఈ చర్చ జరుగుతుంది. 12 గంటలకు ఈ చర్చ ముగుస్తుందని తెలియజేస్తున్నాను. సభ్యులు మాట్లాడేటప్పుడు అంతరాయం లేకుండా ఉంటే అందరికీ వినడానికి అవకాశం ఉంటుంది.

(అంతరాయం)

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా,

మేడమ్ స్పీకర్: ఐ డోంట్ ఎలౌ ఎనీబడీ. చర్చ కొనసాగనివ్వండి. సభ్యులు చాలామంది మాట్లాడేవారు ఉన్నారు. చాలామంది మాట్లాడడానికి ఇంటరెస్టు చూపిస్తున్నారు. సభ్యులు అందరూ దయచేసి వారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. చాలా మంది సిగ్నటరీస్ ఉన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: రవీంద్రనాథ్‌రెడ్డి గారి స్పీచ్ అయిన తరువాత ముఖ్యమంత్రి గారి రిప్లయ్ ఇవ్వాలి. అలా అయితే మాకెలాంటి అభ్యంతరం లేదు. వారి స్పీచ్ ఇన్‌కన్‌క్లూజివ్‌గా ఉంది. రవీంద్రనాథ్ రెడ్డి గారి స్పీచ్ అయిన వెంటనే ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. మీరు అక్కడ నుంచి డైరెక్షన్ ఇవ్వండి. మాకెలాంటి అభ్యంతరం లేదు. చర్చ కొనసాగుతుంది. కాని

ఇష్యూ ప్రొలాంగ్ చేయడానికి మాట్లాడుతున్నారు తప్ప ఏమీ లేదు. మీరు ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్నారు తప్ప ఏదీ కాదు.

మేడమ్ స్పీకర్ః ఇటీజ్ నాట్ కరక్ట్. స్పీకర్ పైన మోటివ్స్ అట్రిబ్యూట్ చేయవద్దని ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. సభ్యులు చాలామంది వారికి అవకాశం కావాలని కోరుతున్నారు. ఎవరైతే సభ్యులు కోరారో వారి కోరికను ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత స్పీకర్ పైన ఉంటుంది. ప్రతిపక్షం వారుకాని, రూలింగ్ పార్టీ వారు కాని ఎవరైనా సరే తప్పని సరిగా వారి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత స్పీకర్‌పైన ఉంటుంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకసిరి)ః ఇటీజ్ ఎ కాన్స్పిరెసీ.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అది తెలుగు దేశం పార్టి వారి యొక్క కాన్స్పరైసీ. మీరు ఆ ట్రాప్‌లోకి పోకూడదు. మీరు ఇంపార్షియల్‌గా ఉండాలి.

ఉ. 10.40

డా. వై . యస్ . రాజశేఖర రెడ్డిః తమరు ఆ ట్రాప్‌లో పడవద్దమ్మా. తమరు పక్షపాత వైఖరితో వుండకూడదు.

( కాంగ్రెస్ పార్టీ నుండి '' మాకు న్యాయం జరగాలి'', ''రోల్ బ్యాక్ '', '' విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' అని నినాదాలు )

వాళ్ల కుట్రలో తమరు పడకూడదు. అది తప్పు. ఇస్యూను డైల్యూట్ చేయాలనే వుద్దేశ్యంతో వారు వున్నారు. సభను స్థంభింపచేయడం మా వుద్దేశం కాదమ్మా. ప్రజల హక్కులను రక్షించాలనేదే మా వుద్దేశ ం . వారు యిస్యూను డైల్యూట్ చేసి తమను ట్రాప్‌లో పడేయాలని చూస్తున్నారు. తమరు ఆ ట్రాప్‌లో పడవద్దని కోరుతున్నాను .

( అంతరాయం )

శ్రీ వై . రామకృష్ణుడు ః మేడమ్ స్పీకర్, ఇంతవరకు దాదాపు మూడు గంటల సేపు దీని పైన రకరకాల అభిప్రాయాలను సభ్యులు వెలిబుచ్చారు. నిమిషానికి ఐదు వేల రూపాయల ప్రజా ధనాన్ని వినియోగించుతున్న విషయం తెలిసి కూడా ఈ విధంగా అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు దోహదపడుతున్నందుకు చాలా విచారంగా వున్నది . అందుచేత డిబేట్ కొనసాగాలి. నేను రూల్ 268 (1) క్రింద మోషన్ మూవ్ చేస్తున్నాను . ఆ రూల్ క్రింద హౌస్‌లో ఓటింగ్ పెట్టి మెజారిటీ చూసుకొని డిబేట్ కంటిన్యూ చేయాలని తమరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ విధంగా రూల్ 268(1)లో క్లియర్‌గా వున్నది .

శ్రీ ఎన్. నర్సింహయ్యః పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి .

(అంతరాయం )

( కాంగ్రెస్ పార్టీ నుండి '' న్యాయం జరగాలి'', ''రోల్ బ్యాక్'' అని నినాదాలు )

( గౌరవ సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య, శ్రీ సున్నం రాజయ్య వెల్ దగ్గర నిలబడి '' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'', ''బేషరతుగా ఉపసంహరించాలి'', ''సామాన్యుడికి భారమైన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' అని నినాదాలు చేయసాగారు )

మేడమ్ స్పీకర్ః ప్లీజ్, కోపరేట్ విత్ ద చైర్ . లెజిస్లేచర్ మంత్రిగారూ, మరలా రిపీట్ చేయండి .

శ్రీ వై . రామకృష్ణుడు ః రూల్ 268(1) క్రింద డిబేట్ జరుగుతున్నప్పుడు డిబేట్‌ను ఆపు చేయమని చెప్పడం కూడా రూల్స్‌ను అబ్యూజ్ చేయడమే . అందువల్ల డిబేట్‌ను కంటిన్యూ చేసే విషయంలో మెజారిటీ అభిప్రాయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను . Rule 268(1) says: "If the Speaker is of opinion that a motion for the adjournment of a debate is an abuse of the rules of the House, he may either forthwith put the question thereon or decline to propose the question."

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి (మడకసిర)ః రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి.

( కాంగ్రెస్ పార్టీ నుండి '' మోసపూరిత ప్రభుత్వ ం, డౌన్, డౌన్, '' దోపిడీ రాజ్యం నంశించాలి'', ''అసమర్థ ప్రభుత్వం డౌన్, డౌన్,'' అనే నినాదాలు )

మేడమ్ స్పీకర్ః దయచేసి సభ్యులందరు సహకరించవలసిందిగా కోరుతున్నాను .

(అధికార పక్షం నుండి అంతరాయం )

ఉ.10.50

ః సభలో తీవ్ర అంతరాయం ః

('' పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి'' , ''రక్షించండి, రక్షించండి, ప్రజాహక్కులను రక్షించండి'' అంటూ నినాదాలు)

('' వుయ్ వాంట్ రోల్ బ్యాక్'' అంటూ కాంగ్రెస్ పార్టీ నుండి నినాదాలు, తీవ్ర గందరగోళం )

(‘‘ విద్యుత్ పై చర్చ కొనసాగాలి , వుయ్ వాంట్ డిస్కషన్’’ అంటూ అధికార పార్టీ నుండి నినాదాలు ః

ఃబెల్ ః

( కాంగ్రెస్ పర్టీ సభ్యులు సభలో కాగితాలను చింపి పైకి విసిరారు )

(‘‘ ప్రజా వ్యతిరేక విధానాల ప్రభుత్వం నశించాలి’’ అంటూ కాంగ్రెస్ పార్టీ నుండి నినాదాలు )

( సభా హక్కులను కాపాడాలి’’, ‘‘ సభాసమయం కాపాడాలి’’ అంటూ అధికార పార్టీ నుండి నినాదాలు )

మేడమ్ స్పీకర్ః దయచేసి గౌరవసభ్యులందరూ తమ తమ సీట్లలో కూర్చోవాలి .

( శ్రీ సున్నం రాజయ్య ( సిపిఐ యయల్), శ్రీ గుమ్మడి నర్సయ్య ( సిపిఐయం ) పోడియం దగ్గర మెట్లపై కూర్చున్నారు)

ఉ.11.00

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నించి ‘‘విద్యుత్ ఛార్జీలపై చర్చ కొనసాగించాలి’’ )

( ప్రతిపక్ష సభ్యుల నుండి ‘‘ తెలుగుదేశం ప్రభుత్వం యొక్క మొండివైఖరి నశించాలి’’ అంటూ నినాదాలు)

మేడమ్ స్పీకర్: దయచేసి గౌరవ సభ్యులందరూ కూర్చోండి, 11 గంటలయింది. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ . ......దయచేసి కూర్చోవలసిందిగా కోరుతున్నాను. చర్చ కొనసాగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను . ప్లీజ్ ...ప్లీజ్

శ్రీ ఎన్ .నరసింహయ్య: తెలుగుదేశం ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ప్రజా వ్యతిరేక మొండి వైఖరి నశించాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నించి '' వీ వాంట్ రోల్ బ్యాక్'' అంటూ నినాదాలు)

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. . దయచేసి సభ్యులందరూ చర్చ జరిగేటట్లు కోఆపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం .

## ప్రభుత్వ ప్రతిపాదన

### కొంతమంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ వై. రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, అనేక పర్యాయాలు లీడర్ ఆఫ్ ది హౌజ్‌తో సహా తమరు కూడ అప్పీల్ చేశారు. నేనూ అప్పీల్ చేశాను. మిగతా మెంబర్స్ అప్పీల్ చేశారు. మిగతా ప్రతిపక్షాలు అప్పీలు చేశారు. ఆ ప్రకారం ఒక రిజులూష్యన్ కూడ పాస్ చేయడం జరిగింది డిబేట్ కంటిన్యూ కావాలని చెప్పి. దాని మీద మెజార్టీ సభ్యుల అంగీకారంతో రిజల్యూషన్ పాస్ చేశాం . అన్ని రకాలుగా ప్రజాస్వామ్య పద్దతిలో చర్యలు తీసుకొని డిబేట్ కంటిన్యూ చేయాలని మేము అనుకొంటే, వాళ్లు సింగిల్ పాయింట్ ఫార్ములా క్రింద వారిని సస్పెండ్ చేయాలని, హౌజ్‌ను నడపనీయకూడదనే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే నిమిషానికి 5 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాం . మనం ఇంకా ఈ సభను స్థబింప చేసుకుంటూ పోతే, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మంచిది కాదని కోరుతున్నాను. అందుచేత గౌరవసభ్యులందరూ ఎవరయితే సభను అబ్ స్ట్రక్ట్ చేస్తున్నారో వారిని సస్పెండ్ చేయవలసందిగా కోరుతున్నాను. రూల్ 300 ను ఇన్‌వోక్ చేస్తున్నాను. దానిని ఇన్‌వోక్ చేసే ముందు, తమరి దృష్టికి ఇంకొక విషయాన్ని తీసుకొనివస్తున్నాను. ఇందాక సూర్యప్రకాష్‌రెడ్డిగారు స్లోగన్స్ ఇస్తూ బెంచి ఎక్కినిలబడ్డారు. అది మన కోడ్ ఆఫ్ కాండక్టుకు వ్యతిరేకం . మన సాంప్రదాయాలకు వ్యతిరేకం . వారి మీద తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నాగేందర్‌గారు, సూర్యప్రకాష్‌రెడ్డిగారు డెస్క్‌లో ఉన్న పేపర్స్‌ను చించి వేయడం జరిగింది. అది కూడ సభా

సాంప్రదాయాలకు , కోడ్ ఆఫ్ కాండుక్టుకు వ్యతిరేకం . కాబట్టి దీని మీద ఆలోచించి, నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Madam, now with your permission, under Rule – 300 (2) of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, I beg to move :

" That the following Members , as named by the Hon'ble Speaker, be suspended from the service of the House for One Day."

Sarvasri / Smt.

1. G. Aruna Kumari
2. M. Buddha Prasad
3. S. Chandrasekhar
4. R. Chenga Reddy
5. Dr. G. Chinna Reddy
6. J.C. Diwakar Reddy
7. D. Gopal
8. P. Govardhan Reddy
9. B. Govardhan
10. Gurnath Reddy
11. M. Hanumantha Rao
12. P. Sabitha
13. A. Indrakaran Reddy
14. D. Jagan Mohan Rao
15. Jaleel Khan
16. K. Jana Reddy
17. N.Kiran Kumar Reddy
18. P. Kista Reddy
19. G. Kuthuhalamma
20. P. Laxmaiah
21. Dr. M.V. Mysoora Reddy
22. K. Nagarjuna Reddy
23. D. Nagender
24. R. Papa Rao
25. S. Pitchi Reddy
26. D. Prasada Rao
27. N. Raghuveera Reddy
28. D. Redya Naik
29. Dr. Y.S. Rajasekhara Reddy

30. N. Rajyalakshmi
31. J. Ram Mohan Rao
32. J. Rathnakar Rao
33. Dr. P. Shankar rao
34. M. Sikhamani
35. D. Sridhar Babu
36. Anam Ramnarayan Reddy
37. D. Srinivas
38. Sudershan Reddy
39. V. Suneetha Reddy
40. K. Surekaha
41. K.R. Suresh Reddy
42. K. Suryapratap Reddy
43. N. Uttam Kumar Reddy
44. N. Varadarajulu Reddy
45. P. Veeraiah
46. K. Venkat Reddy
47. M. Venkata Ramana Rao
48. G. Venkata Reddy
49. B. Venkateshwar
50. Pinnamaneni Venkateshwara Rao
51. Vanama Venkateswara Rao
52. P. Venugopala Reddy
53. A. Vittal Reddy
54. N. Narasimhaiah
55. S. Rajaiah
56. Gummadi Narasaiah

MADAM SPEAKER : Motion moved.

" Now, the question is :

" That the following Members, as named by me, be suspended from the service of the House for One Day."

Sarvasri / Smt.

1. G. Aruna Kumari
2. M. Buddha Prasad
3. S. Chandrasekhar

4. R. Chenga Reddy
5. Dr. G. Chinna Reddy
6. J.C. Diwakar Reddy
7. D. Gopal
8. P. Govardhan Reddy
9. B. Govardhan
10. Gurnath Reddy
11. M. Hanumantha Rao
12. P. Sabitha
13. A. Indrakaran Reddy
14. D. Jagan Mohan Rao
15. Jaleel Khan
16. K. Jana Reddy
17. N.Kiran Kumar Reddy
18. P. Kista Reddy
19. G. Kuthuhalamma
20. P. Laxmaiah
21. Dr. M.V. Mysoora Reddy
22. K. Nagarjuna Reddy
23. D. Nagender
24. R. Papa Rao
25. S. Pitchi Reddy
26. D. Prasada Rao
27. N. Raghuveera Reddy
28. D. Redya Naik
29. Dr. Y.S. Rajasekhara Reddy
30. N. Rajyalakshmi
31. J. Ram Mohan Rao
32. J. Rathnakar Rao
33. Dr. P. Shankar rao
34. M. Sikhamani
35. D. Sridhar Babu
36. Anam Ramnarayan Reddy
37. D. Srinivas
38. Sudershan Reddy
39. V. Suneetha Reddy
40. K. Surekaha
41. K.R. Suresh Reddy
42. K. Suryapratap Reddy
43. N. Uttam Kumar Reddy
44. N. Varadarajulu Reddy
45. P. Veeraiah

46. K. Venkat Reddy
47. M. Venkata Ramana Rao
48. G. Venkata Reddy
49. B. Venkateshwar
50. Pinnamaneni Venkateshwara Rao
51. Vanama Venkateswara Rao
52. P. Venugopala Reddy
53. A. Vittal Reddy
54. N. Narasimhaiah
55. S. Rajaiah
56. Gummadi Narasaiah

(PAUSE)

The motion was adopted and the Members were suspended from the service of the House for One Day.

( After suspension, the Members named by the Hon'ble Speaker still remained in the House and started raising slogans.)

SRI D. NAGENDER : Madam, ask the Government to suspend the power hike. Suspend this Government.

SRI N. RAGHUVEERA REDDY : Suspend the Chief Minister.

శ్రీ ఎన్ .నరసింహయ్య: సస్పెన్షన్‌తో ప్రజా వాణిని నొక్కలేరు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: రక్షించండి, రక్షించండి, ప్రజా హక్కుల్ని రక్షించండి.

(కాంగ్రెస్ సభ్యుల నించి '' వీ వాంట్ రోల్ బ్యాక్'' అంటూ నినాదాలు)

శ్రీ డి నాగేందర్: మోసాల ప్రభుత్వం డౌన్ డౌన్ . ప్రజా వ్యతిరేక విధానాల ప్రభుత్వం నశించాలి. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి.

శ్రీ ఎన్ నరసింహయ్య: ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి. సస్పెన్షన్‌తో ప్రజా వాణిని నొక్కలేరు.

శ్రీ డి .శ్రీనివాస్: స్పీకర్‌గారూ , తెలుగుదేశం పార్టీ వాళ్లు కూడ లేచి నిలబడి మాట్లాడారు. వారిని ఎందుకు సస్పెండ్ చేయరు?

ఉ.11.10

MADAM SPEAKER: Please leave the House.

డా.వై.ఎస్ . రాజశేఖరరెడ్డిః–మేడమ్ స్పీకర్ ...

మేడమ్ స్పీకర్ ః– రాజశేఖరరెడ్డి గారూ, రూల్సు మీకు చెప్పనక్కరలేదు, మీరు సీనియర్ మెంబర్ . Please leave the House.

SRI K.VIDYADHARA RAO: They must leave the House.

SRI D.NAGENDER: We want justice.

MADAM SPEAKER: I appeal to the suspended Members to leave the House.

డా.ఎం .వి. మైసూరారెడ్డి ః– మేడమ్, తెలుగుదేశం వాళ్లు కూడా గొడవ చేశారు, వాళ్లని సస్పెండు చేయలేదు. నేను సీట్లోనే కూర్చుని ఉన్నాను. అయినా నన్ను సస్పెండు చేశారు. నన్నెందుకు చేశారు? నేను సీట్లో నే కూర్చుని ఉన్నా నన్నెందుకు సస్పెండు చేశారని అడుగుతున్నాను. తెలుగుదేశం వారినెవరినీ సస్పెండు చేయలేదు. స్పీకరుగారూ, మీది పక్షపాత ధోరణి .

శ్రీ డి . శ్రీనివాస్ ః– ఇది చాలా అన్యాయం .

శ్రీ జె.సి .దివాకరరెడ్డి ః– ఇది చాలా అన్యాయం .

MADAM SPEAKER: I once again appeal to the suspended Members to leave the House.

డా.ఎం .వి. మైసూరారెడ్డి ః– వాళ్లు కూడా చేశారు. మీది పక్షపాతధోరణి.

SRI J.C.DIWAKAR REDDY: Give us an opportunity, we will register our protest and then we will leave the House.

MADAM SPEAKER: I appeal to the suspended Members to leave the House.

డా.పి. శంకరరావు ః– మొదట ప్రొవోక్ చేసింది వాళ్లు.

శ్రీ డి. నాగేందర్ ః– తెలుగుదేశం సభ్యులను సస్పెండు చేయాలి. సస్పెండు చేయాలి

( కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు 'సస్పెండు చేయాలి ' , 'ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి 'అని గట్టిగా నినాదాలు చేశారు)

MADAM SPEAKER: Please, I am requesting the suspended Members to leave the House.

(ట్రెజరీ బెంచీల వైపు నుంచి గట్టిగా చప్పట్లు)

(ఈ దశలో మార్షల్స్ హౌస్‌లో ప్రవేశించారు.)

SRI D.NAGENDER: We want justice.

MADAM SPEAKER: I appeal to the suspended Members to leave the House.

( శ్రీ ఎన్. నరసింహయ్య తన చేతిలో కాగితాలు చింపి గాలిలోకి ఎగరవేసి
"ఇదేమి రాజ్యం పోలీసురాజ్యం" అని నినాదం చేసారు.)

( శ్రీ జె.సి. దివాకరరెడ్డి పోడియం వద్దకు వెళ్లారు )

ఉ.11.20

శ్రీ ఎన్ . నర్సింహయ్య ః ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం
పోలీసు రాజ్యం, దొంగల రాజ్యం
తెలుగుదేశం మొండి వైఖరి నశించాలి
( "ప్రజా వ్యతిరేకవిధానం నశించాలి". "స్పీకరు పక్షపాతధోరణి, నశించాలి" .
"తెలుగుదేశం ప్రజావ్యతిరేక విధానం నశించాలి" అంటూ కాంగ్రెస్ పార్టీ గౌ. సభ్యుల నుండి నినాదాలు)

SRI J.C.DIWAKAR REDDY: We are also responsible people and we have some responsibility. Please allow us to express our demands.

("పెంచిన విద్యుత్ చార్జీలను .. వెంటనే తగ్గించాలి" .
"ప్రభుత్వ మొండివైఖరి ... నశించాలి" .
"ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం .. దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం". అని సస్పెండ్ అయిన సభ్యుల నుండి నినాదాలు)

MADAM SPEAKER: I request the suspended Members to leave the House.

SRI J.C.DIWAKAR REDDY: We have not crossed the red-line mark. You have also suspended Sri M.Mareppa, M.L.A. who have not attended the House. He was not at all present in the House.

MADAM SPEAKER: Please leave the House.

శ్రీ జె .సి . దివాకర రెడ్డి ః మార్షల్స్‌ను మాపైకి తోలి మళ్లీ మీరు ప్లీజ్ అంటారేమిటమ్మా? మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వరు . మేము లైన్ కూడా దాటి రాలేదు మీరు మమ్ములను కూడా సస్పెండ్ చేస్తే ఎట్లా? ఏమీ చేయకపోతే కూడా మీరు సస్పెండ్ చేస్తే ఎట్లా?

డా .ఎం .వి .మైసూరా రెడ్డి ః నన్ను ఎందుకు సస్పెండ్ చేశారు మేడం ? నాకుసమాధానం చెప్పండి మీరు కేవలం పక్షపాత ధోరణితో చేశారు .

శ్రీ జె .సి . దివాకర రెడ్డి ః మేడమ్ స్పీకర్, మేము మా స్థానాల్లో కూర్చున్నాము వెల్ కూడా దాటి రాలేదు మమ్ములను ఏ రకంగా సస్పెండ్ చేశారు ? ఇది ఎక్కడి అన్యాయం ? ఇక్కడ అసెంబ్లీలో న్యాయం జరగకపోతే ఎక్కడ జరుగుతుంది ? అన్యాయానికి కూడా హద్దు వుండాలి . మారెప్ప హౌస్‌లో లేరు.. ఆయన అసలు రాలేదు.. ఆయనను కూడా సస్పెండ్ చేశారు. ఇంత అన్యాయం అయితే ఎలా ? హౌస్‌లో లేనివారిని కూడా సస్పెండ్ చేసే సంప్రదాయాన్ని సృష్టి స్తే ఎట్లామ్మా ? హౌస్‌లో లేనివారిని సస్పెండ్ చేయడం ఇది ఎక్కడ అన్యాయం ? కామ్‌గా కూర్చున్న వాళ్లను సస్పెండ్ చేయడం ఇది ఎక్కడ అన్యాయం ?

(Marshals took the suspended Members out of the House)

ఉ.11.30

MADAM SPEAKER: Dr. R. Ravindranath Reddy. Resume your speech.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, I want to make a submission.

(INTERRUPTIONS)

Dr. R.RAVINDRANTH REDDY: The House is not in order.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I am sorry. My intention is not to interrupt the speech. But it is very unfortunate. I have been here from the Sixth House. I have never seen such a scene - Leaders agreeing at the BAC in the interaction and thereafter exposing their minds in the House. We have a Committee on Ethics. Certain Assemblies have even charged the Members for destruction of properties of the Assemblies. I request you not to spare this time for all the broken mikes, pulled down curtains, broken furniture and standing on the Benches. These type of acts should not go un-punished.

The Democracy is for airing the views. While the Opposition should definitely have its say, the Government of the day will definitely have its way. This principle should never be forgotten. Fighting with the Marshals we have never seen before. This type of obnoxious behaviour should not go un-punished. In fact, our rules are very clear that the suspended Member should not only withdraw himself from the House, but also go out from the precincts of the House for the period of suspension.

What has happened! An agreement for discussion in the House, then going back, then wasting time of the House and then the last bit of exhibition of filibustering . Is this correct? Is this Democracy? I think we have to set the record straight. I think it is a duty also to ensure that the Opposition is vibrant. This is not vibrant. This is violence. This transcends all the barriers of decency. This is not what has to be done.

I request - I appeal to everybody. Let us have a vibrant Democracy. Let us air different points of view. Let us take any suggestion from any quarter which is good and go about in improving the living-standards in our State. This is grossly incorrect and more so led by a Party - a National Party which is in Power in Maharashtra and which has levied penalty in Maharashtra Legislative Assembly on Members for destroying property therein. There should be some reason for this. Please don't spare the Members who behaved like this. This is my appeal.

ఉ.11.40

## చర్చ

## ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి రంగం సంబంధిత అంశాల గురించి (కొనసాగింపు)

డా . ఆర్ . రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, ప్రతిపక్షంలో ఎవరు అయితే కాంగ్రెస్ నాయకులు వున్నారో, మెంబర్లు వున్నారో వారు చేసే విధానం అట్రాసియస్‌గా వుంది . They have taken the house to ransom. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలయొక్క సమస్యలను సాధించడానికి ఇది సరైన పద్ధతి కాదు అటువంటిది కాకుండా మూడున్నర గంటలు వేస్టు చేయడం జరిగింది . ఒక నిముషానికి 5 వేల రూపాయలు వేస్టు చేయడం అవుతోంది -- ఇది ప్రజల సొమ్ము . ప్రజల సొమ్ము ఈ విధంగా వేస్టు చేయడం అంటే, ప్రజలకు సంజాయిషి చెప్పుకోగలమా? ఒకసారి మనం ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను . అంతకు ముందు మాట్లాడినప్పుడు శ్రీ రాజశేఖరరెడ్డిగారు , శ్రీ మైసూరారెడ్డిగారు గంటన్నర సమయం తీసుకుని మాట్లాడారు . శ్రీ జి . బుచ్చయ్య చౌదరిగారు కూడా మాట్లాడారు . కాని, ఎక్కడ కూడా ఎవరు కూడా అభ్యంతరం - అడ్డంకులు చెప్పలేదు . సభను ఆపుచేసి, ముఖ్యమంత్రిగారి రిప్లయి కావాలని మేము కోరలేదు . కొత్త ప్రిసిడెంటును ఈ విధంగా సృష్టిస్తున్నారు . సి . ఎం . గారు రిప్లయి యివ్వాలనే పద్ధతి బాగాలేదు . బాధ్యత లేకుండా చేశారు . వారికి కుడా అధికారం దొరికే అవకాశం వుంది కనుక సుమారు 8 .30 గంటల నుంచి 11 . 45 గంటలవరకు టైమ్ వేస్టు చేశారు . ఈ వేస్టుకు అంతా కూడా వారు బాధ్యత వహించాలి . ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు దీకి సమాధానం ఇవ్వాలని కోరుచున్నాను . ఎనిమిదిన్నర నుంచి వేస్టు చేశారు . ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడానికి అవకాశం లేకుండా చేశారు . ముఖ్యమంత్రి గారు సంజాయుషి ఇవ్వకుండా ఏదో మేమే ప్రజలయొక్క అవసరాలు, ప్రజలయొక్క సమస్యలను వెంటిలేట్ చేస్తున్నామనుకుంటున్నారు .. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆ పార్టీ వారు ఏది అయితే చెప్పారో, వాస్తవానికి వారి ప్రవర్తన అందుకు విరుద్ధంగా వుంది. డెమక్రాటిక్ సిస్టంలో ప్రిసిడెంటు చేసినవారు వేరే వారికి మార్గదర్శకులు అవుతారు . వీరిని చూసి ఎవరు అయినా చేస్తారు . గతంలో చేశారు - మేము కుడా చేస్తాము అంటున్నారు . మార్షల్స్‌ను పంపితే బయటికి పోవాలి . కాని మార్షల్స్‌ను కొట్టడం, చేయడం ఏమైనా సబబుగా వుందా? ఈ విధంగా చేయడం అందరికి బాధగా వుంది . ఒక మెంబరుగా నేను కుడా బాధ పడుతున్నాను . అందులో, వారి చరిత్ర 105 సంవత్సరాల చరిత్ర . తరువాత వారికి ఎన్ని వ్యసనాలు వచ్చా యో అవన్ని మన కంటికి కనిపిస్తున్నాయి . ఉదయం వచ్చినప్పటి నుండి అసెంబ్లీలో ప్రవేశించడము, ముందు కాంగ్రెసు సభ్యులు శ్రీ డి . నాగేందర్ గారు ఒక మాట అన్నారు . కంగ్రాడ్యులేషన్స్ - ఆల్‌ది బెస్టు - అని చెప్పడం జరిగింది . నేను ఎంతో మంచి ఉద్దేశ్యంతో చేస్తున్నారని అనుకున్నాను . నేను కూడా థాంక్స్ చెప్పడం జరిగింది .. కాని, ఆయన ఉద్దేశ్యం చూస్తే, దురుద్దేశ్యంతో యూ

సభను సాగకుండా చేయడమని అర్థమవుతోంది . ఆ పరిస్థితిని వారు సిగ్గుతో తల వంచుకోవాలని మరొక్కసారి మీతో మనవి చేస్తున్నాను . కనుక, అధ్యక్షా, శుక్రవారం ఏది అయితే ఆగిపోయిన డిబేట్ వుందో, చర్చ వుందో దానిని కొనసాగిస్తూ, 15 నిముషాలు మాత్రమే వుంది, దానిని పొడిగించే అవకాశం ఇస్తారని కూడా నాకు నమ్మకంగా వుంది . నాకు అవకాశం యిచ్చినప్పటి నుండి ఎవరో ఒకరు మాట్లాడుతూనే వున్నారు . కనుక అందరికి తెలిసినవ విషయం . Standard of living is measured by quantum of power consumption. అందరికి తెలిసిందే – ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ అయితే పవర్ జనరేషన్ వుంటుందో -- దాని ఎఫెక్టు ఎంతో వుంటుంది –.. అక్కడ ఎకానమి జరుగుతుంది . స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరుగుతుంది . అదే విధంగా, ఈ నాడు నవీన ప్రపంచంలో... It affects every facet of life and becomes part and parcel of everybody's living. Everyone expects reliable and uninterrupted power supply at reasonable and affordable price.
ఆశిస్తున్నారు . ఆశించడంలో తప్పు లేదు . ప్రభుత్వం యొక్క బాధ్యత విద్యుత్ సరఫరా సక్రమంగా వినియెగదారులకు అందించడం . రిఫారమ్స్ పేరుతో, ప్రభుత్వం తీసుకురావడానికి సహకరించాలి . Starting on the wrong side, reforms are not welcome. అందరికి చర్చించే విధంగా ట్రాన్సపరెంటుగా రిఫారమ్స్ తీసుకువస్తే అది వెల్‌కమ్ .. కాని రాంగ్ సైడ్‌లో దీనిని తీసుకురావడానికి ప్రయత్నించకుడదు . ఇసరైన ట్రాన్సపరెంటు లేదని బయట ప్రపంచం అనుకుంటున్నది -- ప్రజలు అనుకుంటున్నారు . దీని విషయంలో ట్రాన్సపరెంటు తీసుకురావడానికి ప్రభుత్వం ఎటువంటి చ ర్య తీసుకోలేదు దానికి చెప్పవలసిన అవసరం వుంది . 2000 – 2001 సంవత్సరానికి ట్రాన్సుకో ఆదాయం లోటు 3o58 కోట్లుగా చూపించడం జరిగింది ఇందులో ప్రభుత్వం నుంచి 2,100 కోట్లు సబ్సిడీ రూపేణా ఇస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చిననట్లు చెప్పడం జరిగింది . ప్రపంచ బ్యాంకు ద్వారా 500 కోట్ల రూపాయలు మేము ఇస్తామని చెప్పడం జరిగింది . ఈ ఎఫిషియెన్సి ద్వారా 500 కోట్లు వరకు ఎందుకు పరిమితం చేశారు? ఈ ఎఫిషియెన్సిని 3,550 కోట్లకు ఎందుకు పెంచకూడదని మనవి చేస్తున్నాను . 15 పర్సెంటు పెంచి 800 కోట్లు సమీకరించుకోవాలని అనుకున్నారు . దాని వల్ల ట్రాన్సుకో అభివృద్ధి పడుతుంది అంటున్నారు . దీని వల్ల గ్రామీణ ప్రజల మీద , రైతుల మీద , వ్యవసాయదారుల మీద , హౌసు హోల్డు మీద ఎంతో భారం పడుతున్నది . అది ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది . ఈ నాడు రేట్ల షాక్ వల్ల బయట కామన్ మన్ కు బాధ కలిగిస్తోంది . ఇంతవరకు కాంగ్రెసు వారికి ఎజండా లేదు కాని ఈనాడు ఇది ఒక ఎజండాగా తీసుకుని యి ఎజండా ద్వారా

ఉద్యమాలు చేపట్టి, సహాయ నిరాకరణ చేయాలని చెపుతున్నారు రావచ్చు . ఇంకో పార్టీ రావచ్చు . ప్రభుత్వాలు వచ్చినప్పుడు , ఎడ్మినిస్ట్రేషన్ కొరకు ధరలు పెంచడం అవసరం . కాని, ధరలు పెంచకూడదని, శాశ్వతంగా ఉధ్యమాలు చేయడం బాగా లేదు . కాని, ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా, సహయనిరాకరణ చేయండి, మనకు స్వాతంత్ర్యం రాలేదు, మీ రు పన్నులు కట్టకుడదు అని కమ్యూనిస్టు సోదరులు, ష్యూడో సెక్యులరిస్టు – కాంగ్రెసు వారు చెప్పుతున్నారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను . తెలుగు దేశం – బిజెపి మిత్రపక్షంతో, ఎన్నికల్లో పోటీ చేసి గెలిచింది – అది కంటగింపుగా వుంది .కాంగ్రెసుకు . అధికారంలోకి రాలేదని బాధగా వుంది అందుకని మతత్వ పార్టీ అని చెప్పడం సరైంది కాదని మనవి చేస్తున్నాను . కాంగ్రెసు పార్టీయే నిజమైన మతత్వ పార్టీ వారు . వారు –– చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మతకలహాలను సృ ష్టించి – హిందూ – ముస్లిం లకు ఘర్షణలు పెట్టి, 200 మంది మారణకాండకు కారణమయ్యారు .

ఉ. 11.50

ఈనాడు చర్చిలలో, మసీదుల్లో, దేవాలయాల్లో బాంబులు ప్రేలడం, నేరుగా పాకిస్తాన్‌లో మాట్లాడినట్లు కాంగ్రేస్ వారు ‘ సంఘ్ పరివార్ ’ దీనికి కారణమని చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఇంటెలిజన్స్ రిపోర్టుల్లో ఐ.ఎస్.ఐ. యాక్టివిటీలు భారతదేశంలో ఎక్కువయ్యాయనీ, బొంబాయి, హైదరాబాదుల్లో మతకల్లోలాలు సృష్టిస్తున్నాయని, చర్చిల్లో తదితర ప్రార్థనా స్థలాల్లో బాంబులు వారే పేలుస్తున్నారని వచ్చాయి. సంఘ్ పరివార్ వీటిని చేస్తోందని కాంగ్రేస్ వారు చెప్పడం సిగ్గు చేటని చె పుతున్నాను. కాంగ్రేస్ లాంటి మతతత్వ పార్టీ దేశంలో మరొకటి లేదని చెపుతున్నాను.

నాకు సమయం తక్కువగా కేటాయించినందుకు నేను అగ్రికల్చర్ కి సంబంధించిన విషయాలను కొన్ని ఇప్పుడు ప్రస్థావిస్తాను. 31.7.1998న పార్లమెంటులో శ్రీ ఎస్. వేణుగోపాలాచారి ఒక ప్రశ్న వేశారు. విద్యుత్‌బోర్డులు విపరీతమైన నష్టాల్లో నడవడానికి కారణమేమని ప్రశ్నించగా ఆనాటి విద్యుత్ శాఖ మంత్రి సమాధానం చెపుతూ విద్యుత్ బోర్డుల్లో అవినీతి, నిర్వహణాలోపం, సరఫరా మరియు పంపిణీలు లోపభూయిష్టంగా ఉండి, విద్యుత్ చౌర్యం ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో వీటి విషయమై ప్రభుత్వం స్పందించి ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ కంట్రోల్ చేయకుండా, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టకుండా రిఫామ్స్ పేరుతో టారిఫ్‌ని పెంచడం సామాన్య మానవునిపై పన్ను వేసి నడ్డి విరచడం కాదా అని అడుగుతున్నాను. వ్యవసాయానికి

సంబంధించిన విషయంలో అనేక భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. వ్యవసాయానికి ఎక్కువగా ఖర్చౌతోందనీ, వ్యవసాయరంగంలో విద్యుత్ దుర్వినియోగం అవుతోందని, విద్యుత్ చౌర్యం అధికంగా ఉందని అటు ట్రాన్స్ కో ఇటు ప్రభుత్వం మాట్లాడడం సబబుగా లేదని తెలియజేస్తున్నాను. ఈనాడు మెట్ట ప్రాంత రైతులు 46 శాతం ధాన్యం పండిస్తున్నారు. మీ లెఖ్ఖల ప్రకారం 18.25 లక్షల ఆథరైజ్డ్ పంపు సెట్లు, 2.5 లక్షల అనాథరైజ్డ్ పంపు సెట్లు ఉన్నాయని చెపుతున్నారు. ఈ రెండింటి ద్వారా ఖరీఫ్‌లో 75 లక్షల ఎకరాలు పండిస్తున్నారు. రబీలో 35 లక్షల ఎకరాలు పండిస్తున్నారు. ఇది రాష్ట్ర ఇరిగేషన్‌లో 46 శాతం. వీటి విలువ 8వేల కోట్ల రూపాయలు ఉంటుంది. 80 కోట్ల పనిదినాలు వారు గ్రామీణ ప్రాంతాలలో కల్పించుతున్నారు. ఒక లక్ష పైబడిన వ్యయంతో బోర్సు వేసుకొని, మోటర్లు పెట్టుకొని కరెంటు కోసం రెండుమూడు సంవత్సరాలు ఎదురుచూసి కరెంటు రాక, దిక్కుతోచని గ్రామీణ వ్యవస్థ అసస్తవ్యస్తముగా అయిపోయింది. గ్రామీణ యువకులకు చేతి నిండా పని లేకుండా వారు అశాంతికి గురౌతూ, నక్సలిజం వైపుకి వెళుతుంటే, గ్రామీణ ప్రాంతాలు నిర్జీవంగా మారుతుంటే అటువంటి మెట్ట ప్రాంత రైతులను మీరు ఆదుకోవాలా వద్దా ? అని అడుగుతున్నాను. వీరికి సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఉందా ? లేదా ? అని అడుగుతున్నాను.

1995వ సంవత్సంలోని రేట్లు నేడు పెంచిన రేట్లను లెఖ్ఖలోకి తీసుకొంటే, 1995కి పూర్వం 3 హెచ్.పి. కి 150 రూపాయలు వసూలు చేసేవారు. 1996 తరువాత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత అది రూ.450 కి పెంచారు. ఇప్పుడు రెగ్యులేటరీ కమీషన్ వారు 750 రూపాయలకు పెంచడం జరిగింది. దీని వల్ల 500 శాతం సామాన్య రైతులపై భారం పడింది. 5 హెచ్.పి. కి 250 రూపాయలు 1995 పూర్వం ఉంటే 1996 లో రూ.1250 కి పెంచారు. అంటే 8 వందల శాతం పెంచడం జరిగింది. 7 1/2 హెచ్.పి. 375 రూపాయలు 1995లో ఉంటే 1996 లో 2,625 రూపాయలకు పెంచి ఈనాడు 3,750 లకు పెంచడం జరిగింది. దీని వల్ల వెయ్యి శాతం పెంచడం జరిగింది. 10 హెచ్.పి. 5వందల రూపాయలు 1995లో ఉంటే 3500 రూపాయలు 1996 లో పెంచడం జరిగింది. నేడు దానిని 5 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ రకమైన పరిస్థితులు ఉంటే రైతులు ఏ విధంగా జీవనాధారం సాగిస్తారని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలు వదిలి రైతులు పట్టణ ప్రాంతాలకు వెళుతున్నారు. మెట్ట రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. ఆయకట్టు రైతులకు కోట్లాది రూపాయల ఖర్చుతో డ్యామ్‌లు కట్టి, ప్రాజక్టులు కట్టి, కాల్వలు త్రవ్వించి వారికి నీరు సప్లయి చేస్తున్నారు. నీరు వేసే రెండు పంటలకు కేవలం 250 రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నారు. మెట్ట ప్రాంతంలో ఉన్న రైతులు లక్ష రూపాయలకు

పైగా ఖర్చుచేసి బోర్లు వేసుకొని మోటర్లు ఫిక్స్ చేసుకొంటే ఇంత రేటు చొప్పున పెడితే వారికి ఎట్లా వెసలుబాటు ఔతుంది. పేదరికం పెరుగుతోందా. తగ్గుతోందా అని అడుగుతున్నాను. ఆయకట్టుదారులకు సబ్సిడీ ఇస్తున్నట్లు, రైతులకు సబ్సిడీ ఇస్తున్నట్లు మెట్ట ప్రాంత రైతులకు సబ్సిడీ ఇవ్వాలి. ఫ్రీగా కరెంటు సప్లయి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో 70 శాతం బావులు ఉన్నాయి. ఈప్రాంత రైతాంగం ఇంకా బీదరికంలోకి వెళ్లకుండా, కూలీలుగా మారకుండా, అశాంతికి గురికాకుండా ఉండాలంటే వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత పభ్రుత్వంపైన ఉంది. 1995కి పూర్వం రేట్లని మళ్లీ తీసుకురావాలని కోరుతున్నాను. ఈనాడు డిఫరెన్సియేషన్ వచ్చింది. ప్రాజక్టు క్రింద రైతుల ఆర్థిక వ్యవస్థ బాగుంది. వారి యాక్టివిటీలు పెరిగాయి. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వీరి సివిలైజేషన్ పెరిగింది.

MADAM SPEAKER: Dr. R. Ravindranath Reddy garu, will you please continue your speech day after tomorrow.

Dr. R. RAVINDRANATH REDDY: Yes Madam.

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 27th Annual Report of A.P. State Police Housing Corporation Limited for the year 1997-98, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

2. A copy of the 20th Annual Report of A.P. Dairy Development Corporation Limited for the year 1994-95, as required under Section 19 (4) of the Companies Act, 1956 alongwith reasons for delay.

3. A copy of the Annual Report of A.P. Commission for Backward Classes for the year 1998-99, as required under Section 15 of the A.P. Commission for Backward Classes Act, 1993.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- బడ్జెట్ ప్రజంటేషన్‌కి ఇంకా ఒక నిమిషం సమయం ఉంది. ప్రధాన ప్రతిపక్ష సభ్యులు, సి.పి.ఎం. సభ్యులు సభలో లేరు. కాబట్టి మీరేదైనా ప్రొవిజన్ చూసి వారిని సభకి

పిలిపించుకొనే అవకాశం ఉంటే ఆ ప్రయత్నం చేస్తే బాగుంటుంది. వారు సభలో లేకుండా బడ్జెటు పెట్టుకోవడం బాగుండదని నా అభిప్రాయం. ప్రతిపక్ష సభ్యులు సభలోకి వచ్చేట్లు చేస్తే బాగుంటుంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I fully agree with the opinion of Sri N. Indrasena Reddy. Kindly revoke their suspension and call them back.

శ్రీ వై. రామకృష్ణుడు :– ప్రధాన ప్రతిపక్షం వారు ఉదయాన్నే చాలా స్పష్టముగా చెప్పారు. నేడు బడ్జటుని పెట్టనివ్వమనీ, సభని సజావుగా సాగనివ్వమని అన్నారు. వారి ఆలోచనా ధోరణి తెలిసిందే. మేమేదో మాకు ఇష్టం ఉండి వారిని సస్పెండ్ చేయలేదు. ప్రొసీడింగ్స్ కావాలని సస్పెన్షన్ మోషన్ మూవ్ చేశాము. ఇప్పుడు సమయం 12 గంటలు అవుతోంది. బడ్జెటు ప్రెజంట్ చేయాలి. వేరే అంశాలు చర్చించడానికి సమయం లేదు.

SRI ASADUDDIN OWAISI: As the Government has not acceeded to our request for rolling back the hike in power tariff, I and my party Members are walking out.

(Then the Members of MIM staged a walk-out)

శ్రీ వై. రామకృష్ణుడు :– నా మాటలు వినండి. అందరి సమక్షంలో బడ్జటు ప్రజంట్ చేయాల్సి ఉంది. కానీ ప్రస్తుతం పరిస్థితి అలా కనిపించడం లేదు. రాజ్యాంగ పరంగా ఈ రోజే బడ్జటు ప్రవేశ పెట్టాల్సి ఉంది.

MADAM SPEAKER: Now presentation of Budget for 2000-2001

## 2000 2001 సంవత్సరానికి బడ్జెట్ (తుది) సమర్పణ